వరంగల్ వార్త
వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 28, డిసెంబర్ 2022 | 16 పేజీలు



# రామప్పలో సర్వం సిద్ధం

నేడు రాష్ట్రపతి రామప్పకు రాక



2లో...

## రైల్వే భూమి
# కబ్జా




2 లో..

**ప్రభాతవార్త ప్రతినిధి- వరంగల్:**
సర్వే నెంబర్ 85 వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో హాట్‌టాపిక్‌గా మారింది. 1957లో ల్యాండ్ అక్యుపేషన్‌లో భాగంగా రైల్వే అధికారులు రైల్వే లైన్ నిర్మాణం కోసం భూమిని సేకరించారు. మోటర్ లైన్ నిర్మాణం కోసం చేపడుతున్న సర్వేలో 65 ఏళ్ల తర్వాత మళ్లీ వార్తల్లోకి వస్తుంది. పదేళ్ల క్రితం వరకు రైల్వే అధికారుల రికార్డుల్లో ఉన్న 33 గుంటల భూమి పదేళ్ల నుంచి  తప్పి పోయి మరో ప్రైవేటు వ్యక్తి పేరుమీదికి మారింది. ప్రస్తుతం రైల్వే రెవిన్యూ అధికారులు సర్వే చేస్తున్నారు. రైల్వే అధికారులను తప్పు దోవ పట్టించిన సర్వే నెంబర్ 85పై మండల కేంద్రంలోని ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

రికార్డులు మార్చిన విశ్రాంత వీఆర్వో
సర్వే వివరాలు తెలుపని అధికారులు
సర్వే నెంబర్ 85.. సంగతేంటి మరి
వ్యాపారవేత్తకు రాజకీయ నాయకుల అండ





2వ పేజీలో...

### రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి
# ప్రభుత్వం కృషి చేస్తోంది

మంత్రి కే.టి.రామారావు, గంగుల కమలాకర్

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి బిఆర్ఎస్ ప్రభుత్వం చేషి చేస్తామని మంత్రులు కేటిఆర్, గంగుల కమలాకర్‌లు అన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ సారథ్యంలో రేషన్ డీలర్ల సంఘం నాయకులు మంత్రి కేటిఆర్‌ను, గంగుల కమలాకర్‌ను కలిసి సమస్యల పరిష్కారానికై వినతిపత్రం అందించారు. మంత్రులు సమస్యలపై సానుకూలంగా సనంపదించి రేషన్ డీలర్ల సమస్యలు గోదాం నుండి ఎలాంటి కోతలు లేకుండా బియ్యం సరఫరా, వారికి అమలు చేసిన కమీషన్‌తో పాటు పూర్తి బకాయిల చెల్లింపు విషయాలను ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నరేందర్, ఎమ్మెల్సీ రవీందర్‌రావు, రేషన్ డీలర్ల సంఘం నాయకులు నాగరాజు, సత్యనారాయణ, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

### మాజీ నియోజకవర్గంలో
# మంత్రి దయాకర్‌రావు తాజా పర్యటన

16లో...

అడుగడుగునా అభిమానం... వాడవాడలా పలకరింపులు
సంగంలో మంత్రి ఎర్రబెల్లి అంగడంగడి



### మన ఊరు - మన బడి పనులను
# పరిశీలించిన కలెక్టర్



16లో...

# రైల్వే భూమి కబ్జా

(మొదటి పేజీ తరువాయి..)

**రైల్వే అధికారులకు ఎలా తెలిసిందంటే...** మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్‌కు సమీపంలో నిర్మించిన చల్ల గోదాముల్లోని భూమికి ఆనుకొని సర్వే నెంబర్ 85లో 33 గుంటల భూమి ఉంది. ఆ భూమి లోనుంచి గతంలో ఎస్సీ హాస్టల్ ముందు నుంచి రైల్వే స్టేషన్‌కు చేరుకోవడంతో పాటుగా రాజీవ్‌నగర్ కాలనీ వాసులు గుండ్రపల్లి వైపుకు వెళ్లడానికి ఈ మార్గాన్ని ఉపయోగించుకునేవారు. గత పది సంవత్సరాల క్రితం చల్ల గోదామును ఏర్పాటు చేసిన తర్వాత ఈ దారితో పాటు భూమిని కూడా కలుపుకుంటూ గోడ నిర్మాణం చేపట్టారు. చల్ల గోదాముల్లో భూమిని కలుపుకుంటూ గోదాములు కూడా నిర్మించారు. దీంతో అసలు కత బయటకు వచ్చింది.

**రికార్డులు మార్చిన విశ్రాంత వీఆర్వో....** నెక్కొండ మండలంలోనే కాకుండా ఇతర మండలాల్లో కూడా తనకంటూ ఉనికిని ఏర్పాటు చేసిన ఓ విశ్రాంత వీఆర్వో 33 గుంటల రైల్వే భూమిని ప్రైవేటు వ్యక్తి పేరు మీదికి మార్చారు. పలు భూములకు నకిలీ పాస్‌పుస్తకాలు తయారు చేసి ఎన్నో అక్రమాలుకు తెరలేపిన వీఆర్వో తన తెలివితేటలను ఉపయోగించి ప్రభుత్వ భూమిని ప్రైవేటు భూమిగా మార్చారు. అనేక అక్రమాలకు పాల్పడిన వీఆర్వో ఇంటిపై ఇటీవల టాస్క్‌ఫోర్సు అధికారులు దాడి చేసి పలు కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. ఆ వీఆర్వోపై కేసు నమోదు చేసి జైలుకు పంపారు. ప్రస్తుతం ఆయన తయారు చేసిన పాస్‌పుస్తకంతో భూమిని కాజేయాలని గోడాము నిర్వాహకులు చూస్తున్నారు.






**సర్వే వివరాలు తెలుపని అధికారులు....** మూడో లైన్ నిర్మాణం చేస్తున్న రైల్వే అధికారులు ఇటీవల భూమి కోసం సర్వే చేపట్టారు. అందులో రెవిన్యూ అధికారులు కూడా పాల్గొన్నారు. సర్వే వివరాలు రెవిన్యూ అధికారులు తెలుపడం లేదు. సర్వే నెంబర్ 85లోని 33 గుంటల భూమికి సంబందించిన పూర్తి వివరాలు తెలుపడానికి రెవిన్యూ అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో దారి ఉండేదని ఆ దారిని కూడా కబ్జా చేసి గోడను నిర్మించారని రాజీవ్‌నగర్ కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా భూమిపై సర్వే చేయించి అక్రమంగా భూమిని పట్టా చేసుకున్న వారిపై కేసు నమోదు చేయాలని కాలనీ వాసులు అంటున్నారు. అధికారులు నిజ నిజాలు తేల్చాలని డిమాండ్ చేస్తున్నారు. ల్యాండ్ అక్యూపేషన్ చేసిన ప్రభుత్వ భూమిని, కబ్జా చేసిన భూమిని స్వాధీనం చేసుకున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



# రామప్పలో సర్వం సిద్ధం

## నేడు రాష్ట్రపతి రామప్పకు రాక

## పాలంపేటలో కాన్వాయ్ ట్రయల్ రన్

**ములుగు, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రామప్ప సందర్శన నిమిత్తం ఈ నెల 28 న సర్వం సిద్ధమైంది. జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య ఆధ్వర్యంలో అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. మంగళవారం కాన్వాయ్ ట్రయల్ రన్ పూర్తి చేశారు. ప్రధాన రహదారులు అన్నింటిని శుభ్రం చేసి, రహదారులకిరువైపుల తెల్లని పరదాలు ఏర్పాటు చేశారు. రామప్ప ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ప్రసాద్ పథకంలో భాగంగా వివిధ రకాల అభివృద్ధి పనులకు రాష్ట్రపతి శంకుస్థాపన చేయనుండటంతో ఇందుకు సంబంధించిన శిలాఫలకం పనులు అన్నీ పూర్తి అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణ ఆదిత్య





ఆధ్వర్యంలో మంగళవారం రామప్ప ప్రాంగణంలో జిల్లా అధికార యంత్రాంగంతో కీలక సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రపతి నేపథ్యంలో కావాల్సి న ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అధికారులు అందరు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని అన్నారు. సాయుధ పోలీసు నిఘాను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భారీ భద్రతలో భాగంగా సాయుధ పోలీసులను మోహరించి పోలీసు నిఘాను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భద్రతా ఏర్పాట్లలో ఏ మాత్రం నిర్లక్ష్యానికి తావు లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అధికారులు తమకు కేటాయించిన విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. రాష్ట్రపతి పర్యటన బుధవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉంటుందని అన్నారు. గిరిజన కళాబృందాలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రామప్ప గార్డెన్‌ను పునరుద్ధరించడంతో పాటు ఆవరణ మొత్తాన్ని శానిటైజ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. కాగా జిల్లా అధికార యంత్రాంగం మొత్తం కరోనా పరీక్షలు చేయించుకునా న్నరు.

# 5వ విడత రైతులకు రూ. 7,676.061కోట్లు

*ఖమ్మం కార్పొరేషన్, డిసెంబర్ 27, ప్రభాతవార్త :*

గత వానాకాలం 65లక్షల మంది అర్హులైన రైతులకు రూ. 7,434.67కోట్లు రైతుబంధు నిధులు ప్రభుత్వం సిద్దం చేసిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ జఅయ్‌కుమార్ స్పష్టం చేశారు. రేపటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా రైతుల ఖాతాల్లో నగదు జమ చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారని రైతులందరికి మంత్రి పువ్వాడ శుభాకాంక్షలు తెలిపారు. అన్నం పెట్టే అన్నదాత యాచించే స్దితిలో కాదు.... శాసించే స్దానంలో ఉండాలన్నది ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్ష అని అన్నారు. రైతు కేంద్రంగా పాలన సాగుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, తెలంగాణ పథకాలు దేశమంతా అమలు చేయాలని రైతులు నినదిస్తున్నారని పేర్కొన్నారు. రైతుబంధు, రైతుభీమా, సాగుకు 24గంటలు ఉచిత కరెంటు, సాగునీళ్ళు రైతుల హక్కు అని అన్నారు. దేశాన్ని పాలిస్తున్న పాలకులకు రైతుల పట్ల చిత్తశుద్ధి లేదని, అబద్దపు హామీలతో గద్దెనెక్కిన కేంద్ర ప్రభుత్వం ఎనిమిదన్నరేళ్లయినా ఒకే స్పష్టమైన వ్యవసాయ విధానాన్ని రూపొందించలేకపోయారని పేర్కొన్నారు. ఉపాధి హామీకి వ్యవసాయం అనుసంధానం 60ఏళ్ళు నిండిన రైతులకు ఫించను, పంటలకు మద్దతుధరల విషంలో స్వామినాథన్ కమిటీ సాఫార్సుల అమలు, 2022నాటికి రైతుల ఆదాయం రెట్టింపు వంటి హామీల విషయంలో దేశ రైతాంగాన్ని దారుణంగా మోసం చేశారని ధ్వజమెత్తారు. రైతుల విషయంలో పాలకుల దృక్పదం మారాలని, రేపటి నుండి 10వ విడత రైతుబంధు నిధులు విడుదల సందర్బంగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు.

# బీఆర్ఎస్ నుంచి 200 మంది కాంగ్రెస్‌లో చేరిక

## పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే సీతక్క

## ఎనిమిదేళ్ల కేసీఆర్ పాలనలో పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదు

## పేదలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యం : ఎమ్మెల్యే సీతక్క



**ఏటూర్‌నాగారం,డిసెంబర్ 27, ప్రభాతవార్త:** ఏటూర్‌నాగారం మండలంలోని షాపల్లి, కొత్తూరు, దొడ్ల, మల్యాల, కొండాయి గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు సుమారు 200 మంది ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరినీ ఎమ్మెల్యే సీతక్క సాదరంగా ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే సీతక్క హాజరై మాట్లాడుతూ ఎనిమిదేళ్ల కేసీఆర్ రపాలనలో పేదలకు ఒరిగేందేమీ లేదన్నారు. పేద ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని అన్నారు. కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని ఆమె అన్నారు. దళితులకు మూడెకరాలభూమి, డబుల్ బెడ్ రూమ్, ఏకకాలంలో రైతుల రూ. 1 లక్ష రుణమాఫీ, ఇంటికో ఉద్యోగం తదితర హామీలు ఇచ్చి పేద ప్రజలకు చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని, రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తధ్యమన్నారు. పోడు భూములలో వ్యవసాయం చేసుకుంటున్న గిరిజన రైతులకు యాజమాన్య హక్కు పత్రాలు వెంటనే మంజూరు చేయాలని, రైతుల పాలిట శాపంగా మారిన ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తూ కార్యకర్తలను కాపాడుకుంటామని ఈసందర్భంగా ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మందపల్లి సత్యం, కోవిల రాజు, ఇస్లావత్ కన్నయ్య, బొల్లి సారయ్య, పడిగల నారాయణ, బత్తుల రాజు, కుంజం చుక్కయ్య, పూనెం సమ్మయ్య, మాదరి సమ్మయ్య, మందపల్లి కౌసల్య, పడిదల నాగమణి, కుర్సం రాజు, సోమయ్య, సింగ్, తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, మండలపార్టీ అధ్యక్షులు చిటమట రఘు, కన్నాయిగూడెం జెడ్పిటీసీ నామకరణ్ చంద్‌గాంధీ, ఖలీల్‌ఖాన్ అప్సర్‌పాషా, వావిలాల చిన్న యల్లయ్య, నర్సింహారావు, బాలరాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థి అభ్యసన, విద్యా సామర్థ్యాలను పరిశీలించిన : ఎంఈవో

*తిరుమలాయపాలెం,డిసెంబర్ 27, ప్రభాతవార్త :*

విద్యార్థులలో కనీస అభ్యసన సామర్ద్యాలను, విద్యా ప్రమాణోలను పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం తొలిమెట్టు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని మండల విద్యాశాఖాధికారి బీవీ రామాచారి మంగళవారం పేర్కొన్నారు. తొలిమెట్టు కార్యక్రమం అమలు, లక్ష్యసాధనలో భాగంగా తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు, కాకరవాయి, బీరోలు, జల్లేపల్లి, సుబ్లేడు, పాతర్లపాడు, గోల్‌తండా ప్రాథమిక పాఠశాలలను మంగళవారం ఆయన క్షేత్రస్దాయిలో పరిశీలన చేశారు. దీనిలో భాగంగా పాఠశాల నిర్వహణ ఉపాధ్యాయుల తరగతి గది బోధనలు, విద్యార్థుల స్పందన, ప్రజ్ఞను పరిక్షించారు. పాఠశాలలోని ప్రతి విద్యార్ధి అభ్యసన, విద్యాసామర్ద్యాలను పరిశీలించారు. ఈ సందర్బంగా విద్యా ప్రమాణాల పెంపుదలపై చేపట్టవల్సి న విషయాలను పాఠశాల ఉపాధ్యాయులతో చర్చించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధరావత్ శ్రీను, జయరాం, అపర్ణ, విజయకుమారి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికుడు మృతి కి నివాళి

**ఇనుముల శ్రీనివాస్ సిఐటియూ**

**మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 27:** ఖిలా వరంగల్ మండల్ మండలం ప్రాంతానికి చెందిన హమాలీ కార్మికుడు పుప్పాల బాబు నిన్న ఆ నారోగ్య సమస్యలతో మరణించారు. ఆల్‌మిల్ హమాలీ నాయకుడు పుప్పాల బాబు యొక్క పార్థివ దేహన్ని సందర్శించి మృత దేహనికి పూలమాల వేసి నివాళుల ర్పించి వారి కుటుంబాన్ని ఓదార్చిన సిఐటియూ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు, ఆల్‌మిల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఇనుముల శ్రీనివాస్. ఈ సందర్భంగా పుప్పాల బాబు కుటుంబానికి ఆల్‌మిల్ హమాలీ సంఘం అండగా ఉంటు ందని అన్నారు. కార్మికులకు ఏ కష్టం వచ్చిన అందుబాటులో ఉం టూ కార్మికులతో కలిసి నడుస్తూ ఎల్లావేలాల వారిలో ఒక్కడిగా ఉంటూ కార్మికుల వారి కుటుంబాల సాధకబాదకాలలో ముందుటనని అన్నారు. ఈ అంతక్రియ కార్య క్రమంలో వేలాల వారిలో మరణి ంచడం జరిడింది. అతనిని సంద ర్శించి శ్రద్దాంజలి ఘటించి వారి



కుటుంబానికి ప్రగాఢ సాను భూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆల్‌మిల్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మైదం రత్నం, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల మురళి, హమాలీ ముఠా పెద్ద మనిషి బండి మల్లయ్య, కార్మిక నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# మండల పూజ ముగింపు మహోత్సవం

**నర్సంపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

స్థానిక పట్టణ నర్సంపేట శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం ప్రాంగణంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ సేవరత్న అవార్డు గ్రహీత కీర్తిశేషులు శింగిరికొండ రామాంజనేయులు గుప్తా అశీస్సులతో ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ రజిని గుప్తా ఆధ్వర్యంలో మంగళవారం 22వ (ద్వి వింశతి) మండల పూజ మహోత్సవం ఏర్పాటులో నవంబర్ 15,2022 మంగళవారం మొదలు కొని 27 డిసెంబర్ 2022 మంగళ వారం వరకి 43వ మహా అన్న దానం మండల పూజ ముగింపులో ఉదయం ఆలయ చైర్మన్ బృందం నూతన వస్త్రం ధరించి పూర్ణాహుతి పురస్కరించుకొని మంగళ వాయి ద్యా సన్నాయి బ్యాండు ధ్వనులతో గర్భగుడి స్వామి వారికి అభిషేకాలు పూజలు నిర్వహించగా ఈశాన్య దిశలో హోమగుండంలో నిత్యఅర్చ కులు దేవిష్ మిశ్రా నిర్వహణలో పూజ లు నిర్వహిస్తూ పూర్ణాహుతి సమర్పణ చేయగా మంగళవారం మహా అన్నదాతలుగా పాల్గొన్న అన్నదాతలు గొట్టెపర్తి రాజేందర్ త్రివేణి, పాల డుగుల పూర్ణచందర్ శ్రీలత, శంకం భక్తుల శివప్రసాద్ దివ్య, అడ్డగట్ల రవి లావణ్య కుమారుడు శ్రీనాథ్, గట్టు రమేష్ బాబు ధనలక్ష్మి కుమారులు శ్రీధర్, వినేష్, శ్రీనివాస్, కీర్తిశేషులు దేవరశెట్టి అనసూయమ్మ జ్ఞాపకార్థం కుమారుడు రఘు సంధ్యారాణి, శ్రీరామోజు హరి, కరుణశ్రీ కుమారుడు భవాదీప్ జన్మదినం కోడి యాదగిరి, సుజాత, దండి రాజ్‌కుమార్, సరిత, అనంతుల రామనారాయణ, రాజకళ, పరిష, శ్రీనివాస్, ఈశ్వరమ్మ, దారావత్ దస్రు పార్వతి, కరిపోజు శ్రీనివాసచారి, ప్రశాంతి, బోగోజు రాజు, కల్పన, వెల్లండి రాజ్‌కుమార్, స్వప్న, బూరల బాల రాజు, జ్యోతి, నాయినేని అఖిల, వీణ, మారం కేదారే దేవేందర్, స్వరూపలు పాల్గొనగా ఆయల చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు స్వీకరించి, శిరస్సుపై నైవేద్యం ధరించి 18 మెట్లపై జ్యోతులను వెలిగిస్తూ టెంకాల యలు, పూలు, సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, శ్రీరాం ఈశ్వ రయ్య, బాల్నె సర్వేశం, శ్రీరాముల శంకర య్య, భూపతి లక్ష్మీనారాయణ, శింగిరికొండ వేణుగో పాల్‌గుప్తా,



ఇరుకుల్ల వీరలింగంగుప్తా, మాదారపు రవీందర్, పాలకుర్తి శ్రీనివాస్, బీరం రవీందర్‌రెడ్డి, పుల్లూరి కపిల్‌స్వామిగౌడ్, అడ్డగట్ల మల్లయ్య, శ్రీరాముల కార్తిక్, మర్రి యాదగిరి, గందె సంజీవరావు, చిలువేరు వెంకటరాజ్యం, ఆలయ బృందం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యా వెలుగులను నింపడమే ప్రభుత్వ లక్ష్యం

**నల్లబెల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

నిరుపేద, వెనుకబడిన విద్యార్థులకు విద్యా వెలుగులు నింపడమే ముఖ్యమంత్రి కేసిఆర్, టిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, పేర్కొన్నారు. మండలం లోని రుద్రగూడెం జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో 77మంది విద్యార్థులకు సోలర్ లైట్ల పంపిణి కార్యక్రమం పాఠశ్శాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా



పాల్గొన్న వైస్ఎంపిపి మాట్లాడుతూ బీద విద్యార్థుల బంగారు భవిష్యత్ కలకాలం బాగుండాలనే ఉద్దేశంతో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో సోలర్ ల్యాంపులు విద్యార్థులకు పంపిణి చేయడం జరిగిందని ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోనే విద్యకు పెద్ద పీట వేస్తున్నారని ఆమె గుర్తు చేశారు. అనంతరం విద్యార్థులకు సోలర్ లైట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మల్లాడి కవిత విజేందర్‌రెడ్డి,స్కూల్ కాంప్లెక్ చైర్మన్ రవి, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో జరిగే మహాసభను విజయ వంతం చేయ్యండి

**ఎల్కతుర్తి ప్రభాతవార్త డిసెంబర్ 27:** ఎల్కతుర్తి మండల కేంద్రంలో పోస్టర్ అవిష్కరణ లో భాగంగా ఈ నెల 29న ఖమ్మంలో జరిగే రాష్ట్ర మహసభల ను విజయవంతం చేయ్యాలనీ హస్మకొండ జిల్లా, వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి, గుమ్మడి రాజుల రాము లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని, నీరూ కార్చేలా చేస్తుందని, ఈ నెల 29న జరిగే రాష్ట్ర మహసభల తీర్మానలలో, ఉపాది హామీ చట్టాన్ని అమలుపరచాలని, 2023 బడ్జేట్లో200 కోట్లు కేటాయిం చాలని, డిమాండ్ చేశారు. అలాగే 200 రోజు పని కనిపించాలని 600 రూపాయలు కూలి చెల్లిం చాలని గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు కల్పించాలని, ఈ నెల 29న జరిగే రాష్ట్ర మహసభలకు వేలాది మంది తరలి రావాలని, ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబాల స్వరూప లోకిని స్వరూప, దుంపేటి అరుణ కమిటి సభ్యులు, అంబాల మమత జనగాం సరోజన, వీణంవక రమేష్ చారి ముద్ర కోల యాదగిరి, గొలే రాదా, అల్లి



సుమలత, మాటూరి ప్రభులత వేలు స్వామి సుబ్రహ్మా ణ్యం, జంగం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# జీజీఆర్‌పల్లి గ్రామానికి రోడ్డు మరమ్మత్తులు చేయించిన రాణా



**నర్సంపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

మండలంలోని గుర్రాలగండిరాజపల్లె గ్రామంలో ప్రజలు నిత్యం నడిచే రోడ్డు గుంతల మయం కావడంతో బిజెపి నియోజకవర్గ నాయకుడు రాణా ప్రతాప్‌రెడ్డి తన సొంత ఖర్చులతో రోడ్డును మరమ్మత్తు చేయించి తన ఉదారతను చాటుకున్నారు. నిత్యం గ్రామస్తులు నడిచే ఈ దారి వర్షాకాలం వస్తే బురదమయం కావడం, వేసవిలో గుంతల మయం కావడంతో పలుమార్లు గ్రామ సభల్లో రోడ్డు నిర్మించాలని ప్రజలు కోరినప్పటికి సర్పంచ్ దాటవేశారు. దీంతో గ్రామానికి చెందిన రైతులు, యువకులు రాణా ప్రతాప్‌రెడ్డి వద్దకు పోయి విషయం చెప్పగా వెంటనే స్పందించిన రాణా ట్రాక్టర్లతో మొరం పోయించి డ్రోజర్‌తో చదును చేయించారు. అధికార పార్టీకి చెందిన సర్పంచ్ చేయలేని పనిని రాణా ప్రతాప్‌రెడ్డి చేయించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# మాజీ నియోజకవర్గంలో మంత్రి దయాకర్‌రావు తాజా పర్యటన



**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

రాజకీయం అంటే కొంత మందికి రాజనీతి... జీవనభృతి. కాని ఎర్రబెల్లి దయన్నకు అది ప్రజలతో మమేకమయ్యే ఒక సోపతి. సేవ చేసే నిత్య వృత్తి. దయన్న అంటే ఓటర్లకు రాజకీయ నాయకుడు కాదు... ఒక ఆప్తుడు... మిత్రుడు కుటుంబ సభ్యుడు. అంతులేని ప్రేమను పంచే అభిమాన ఆత్మీయుడు అందుకే మాజీ నియోజకవర్గమైన ఆయనపపట్ల ఉన్న ప్రేమలో తాజాదనం తగ్గలేదు. చింతపల్లి గ్రామం, సంగెం మండలం గతంలో ఎర్రబెల్లి దయాకర్‌రావు మూడు సార్లు గెలిచిన వర్దన్నపేట నియోజజకవర్గంలో పరిధిలోని ప్రాంతం మంగళవారం సంగెం మండలం చింతలపల్లి గ్రామంలో కాటమయ్య గుడి జాతర సందర్భంగా మంత్రి అక్కడికి వెళ్లడంలో చింతలపల్లి వాసులు దయన్న పట్ల అంతులేని ప్రేమని ప్రదర్శించారు. సంగెం మండలం అంబేద్కర్ చౌరస్తా నుంచి మంత్రి ఎదురు వచ్చి దయాకర్‌రావుని ఆహ్మానించారు. అడుగడుగునా పలకరిస్తూ ఇంటికి రమ్మంటూ దయన్నతో పాత స్మృతులను నెమరు వేసుకున్నారు. ప్రజలను తన కుటుంబ సభ్యులుగా భావించే మంత్రి దయాకర్‌రావు కూడా అంతే ఉత్సాహంతో అభిమానంతో ఇంటింటికి వెళ్లి పేరు పెట్టి పలకరించి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. చింతపల్లిలో దయాకర్‌రావు అభిమాని బొమ్మ సదానందంగౌడ్ ఇటీవల తాటిచెట్టు మీద నుంచి పడి గాయాల పాలుకాగా నేడు వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆ తర్వాత టీచర్ భానుమూర్తి నివాసానికి వెళ్లి పంతులు ఏం చేస్తున్నాడు, ఎక్కడున్నాడు అని అప్యాయంగా అడిగారు. చింతపల్లిలో గ్రామపంచా యతీ వద్ద ఉన్న హనుమాన్‌గుడిలో కొబ్బరికాయ కొట్టి కాలమయ్య గుడికి బయల్దేరి వెళ్లారు. కాటమయ్యగుడిలో ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంతో మంత్రితో పాటు ఎంపిపి కళావతి, నరహరి, ఎంపిటిసి పావని-యుగేందర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు జీ.బాబు, మండల పార్టీ అధ్యఓఉలు సారంగపాణి, రెడ్‌క్రాస్ సొసైటి వైస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొడూరు సదయ్య, సంగెం పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ నల్లతీగల రవి, గ్రామ పార్టీ అధ్యక్షులు శర్మ, మండల రజక సంఘం అధ్యక్షులు మునుకుంట్ల మోహన్ తదితరులు ఉన్నారు.

పరకాల వార్త

## పర్వతాల శివాలయ ప్రతిష్టాపన కరపత్రాన్ని ఆవిష్కరించిన మంత్రి

*పర్వతగిరి, డిసెంబర్ 27, ప్రభాతవార్త*



పర్వతగిరి మండల కేంద్రంలో మంగళవారం పర్వతాల శివాలయ ప్రతిష్టాపన కరపత్రాన్ని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆవిష్కరించారు. జనవరి 28న ఉదయం 9.36 నిమిషాలకు ఆలయ ప్రతిష్టాపన జరుగనని 26 మొదలుకొని 27, 28, 29 వ తేదిల్లో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడుతాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పరమేశ్వరుని కృపకు పాత్రులు కావాలని ప్రతిష్టా కార్యక్రమ నిర్వాహకులు పేర్కొన్నారు.

## కేవిపిఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

*పర్వతగిరి, డిసెంబర్ 27, ప్రభాతవార్త*




పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలో సోమవారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి(కేవిపిఎస్) గ్రామ కమిటి ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఉపాధ్యక్షులు పొడేటి దయాకర్ మాట్లాడుతూ దళితుల సమస్యల పైన అనేక సంవత్స రాల నుండి కేవిపిఎస్ అనేక పోరాటాలు చేస్తూ విజయాలు సాధించిందని అన్నారు. అర్హులైన దళిత పేదలందరికి సొంత గృహాలు ప్రభుత్వం కట్టించాలని దళితులకు జీవనాధారమైన భూమిని కూడా చూపించాలని అలాగే దళితులకు మూడెకరాల భూమి పంచాలని దళిత గృహాలు అందరికీ 300 యూనిట్ల విద్యుత్ సౌకర్యం అందించాలని దళిత బందు కోసం దరఖాస్తు చేసుకున్న అందరికీ దళిత బందు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. కేవిపిఎస్ గ్రామ అధ్యక్షులుగా పసునూరి యాకేష్, ఉపాధ్యక్షులుగా మునిగెటి యాకాంబరం, యాకరాజు, ఆబర్ల యాకరాజు, ఒగ్గు శ్రీను, ఒగ్గు రమేష్, కమిటీ సభ్యులుగా పసునూరి వినయ్, పొడేటి నరేష్, ఒగ్గు వెంకటేష్, కొండేటి మధు, పసునూరి వెంకన్న, కొమురయ్య తదితరులను ఎన్నుకున్నారు.

## కోలిండియా స్థాయి పోటీలను తిలకించిన రజాక్

*కొత్తగూడెం, డిసెంబర్ 27 - ప్రభాతవార్త:*

శ్రీరాంపూర్ ఏరియాలో డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ ఆధ్వర్యంలో ప్రగతి స్టేడియంలో నిర్వహిస్తున్న బాడీ బిల్డింగ్ , వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొన్నారు. శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డిలను ఆయన కలిశారు. టీబీజీకేఎస్ అదినాయకత్వం యాజమాన్యంతో మాట్లాడి మహిళలకు కూడా బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్, అవకాశం ఇప్పించినట్లు ఈ సందర్భంగా తెలిపారు. సింగరేణి పార్టిసిపేట్ చేస్తున్న ప్రతీ ఒక్కరూ, మంచి ప్రతిభ కనపర్చి కోలిండియాలో సింగరేణి పేరును ముందు వరుసలో నిలబెట్టాలని అన్నారు. భీముడు, మోహన్‌రెడ్డి, లిక్కి చంద్రశేఖర్, చిరంజీవి, మాన్విత, రమాకాంత్, అజీజ్, శ్రీనివాస్ అశోక్, వెంకటేశ్వర్లు, డి.రాజు, పాల్గొన్నారు.



## స్వయం సహాయక బృందాలకు ఆన్‌లైన్‌లో అకౌంటింగ్‌పై శిక్షణ

**-ఆన్లైన్ అకౌంటింగ్‌తోనే పారదర్శకత**

*రాయపర్తి, డిసెంబర్ 27, ప్రభాతవార్త*

స్వయం సహాయక బృందాలు నిర్వంహిచుకునే నెలసరి సమావేశంలో జరిగే లావాదేవీలను ఆన్లైన్‌లో ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేసుకున్నట్లయితే సభ్యుల మధ్య పారద్శకత ఏర్పడుతుందని సీబీవో ఆడిటర్ సంపత్ ఇల్లంద క్లస్టర్ కోఆర్డినేటర్ గోలి కొమురయ్యలు సూచించారు. మంగళవారం ఇల్లంద గ్రామంలోని స్వయం సహాయక బృందాల ప్రతినిధులక బుక్‌కీపర్లకు ఆన్లైన్ అకౌంటింగ్‌పై శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో వారు పాల్గొని నెలసరి లావేదేవీల వివరాలను ఆన్లైన్లో నమోదు చేసే ప్రక్రియను వివరించారు. నెలసరి సమావేశంలోనే ఆన్లైన్ అకౌంటింగ్ చేయడం ద్వారా అవకతవకలకు చెక్కు పెట్టవచ్చని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో వీవోఏలు తక్కల్లపల్లి శోభ రమ, తక్కల్లపల్లి పద్మావతి, వీవో ప్రతినిధులు, తూల శ్రావణి బాను, అరుణ, తాడికాయల మౌనిక కాపర్లు మౌనిక స్వప్న మమత తదితరులు పాల్గొన్నారు.

## పాడి పశువుల్లో పిండి మార్పిడి పై అవగాహన

**కెవికె శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న**

*మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 27:*



కృషి విజ్ఞాన కేంద్రం మామునూర్ వరంగల్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్ద ఆధ్వర్యంలో పీవీ నరసింహరావు పశువైద్య విశ్వవిధ్యాలయం పరిధిలోని కోరుట్ల పశు వైద్యకళాశాలలో అమలవుతున్న పిండ మార్పిడి ప్రక్రియను క్షేత్ర స్దాయిలో అమలు పరచడం జరిగిందని కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డా.రాజన్న తెలిపారు. చాగల్ మీదికొండ గ్రామాల్లోని డైరీ ఫారాల్లో 15 పాడి పశువులను పరిక్షించి పిండ మార్పిడి ప్రక్రియను 12 తేదిల్లో అమలు చేసుకోవడం జరుగుతుందని పిండ మార్పిడితో అధిక పాల ఉత్పత్తి తద్వారా ఆడ దూడలుగా పుడతాయని అన్నారు. ఈ పిండ మార్పిడి ప్రక్రియ కేంద్ర ప్రభుత్వము గోకుల్ గ్రామ్ కింద కోరుట్ల పశువైద్య కళాశాలలో ప్రధాన శాస్త్రవేత్త డా.కె.రామచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి ఎగ్జుగ్యూటివ్ ఆఫీసర్ డా.రఘుబాబు, కెవికె శాస్త్రవేత్త డా.సాయికిరణ్, పశుగణాభివృద్ధి సంస్థ సబ్యులు చింతకుంట ఉపెందర్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## గ్రామపంచాయతీలకు పక్కా భవనాలు-ఎమ్మెల్యే చల్లా

*నడికూడ,ప్రభాతవార్త:*

గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పరిపాలనా కొనసాగుతుందని పరకాల ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి అన్నారు.అందులో భాగంగా పక్కా భవనాలు లేని గ్రామపంచాయతీలకు భవనాలు మంజూరు చేసినట్లు తెలిపారు.నియోజక వర్గానికి 49 గ్రామపంచాయతీ భవనాలు మంజూరు చేసి ఒకో క భవనానికి 20 లక్షలు కెటాయించినట్లు తెలిపారు.నడికూడ మండలంలోని 9 గ్రామపంచాయతీలకు మంజూరు చేయడం జరిగింది.నడికూడ మండలంలోని 9 గ్రామాలు నడికూడ, చర్లపల్లి, నర్స క్కపల్లి, నార్లాపూర్, పులిగిల్ల, సర్వాపూర్, ముస్త్యాలపల్లి, ధర్మారం, చౌటుపర్తి గ్రామాలకు భవనాలు మంజూరు కాగా గ్రామ సర్పంచ్‌లు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామాలలో ప్రజాసమస్యల పరిష్కారానికి సర్పంచ్‌లు మరింత కృషి చేయాలని మార్చి 2023 లోగా భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే సర్పంచ్‌లకు సూచించారు.నడికూడ మండల అభివృద్ధికి కృషి చేస్తున్న పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి బీఆర్ఎస్ మండల అద్యక్షుడు దుర్శెట్టి చందు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామపంచాయతీలకు పక్కా భవనాలతో పాటు 3 గ్రామాలలో 3 మహిళా భవనాలకు 51 లక్షల రూపాయలు మంజూరు చేయడం హర్షనీయమన్నారు.

## స్థానిక సర్పంచ్‌లు పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలీ

**-కలెక్టర్ గోపి**

*సంగెం, డిసెంబర్ 27, ప్రభాతవార్త*



మండలంలోని ఆయా గ్రామాల స్థానిక సర్పంచ్‌లు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలని వరంగల్ జిల్లా కలెక్టర్ గోపి సూచించారు. సంగెం మండల పరిధిలో గల మొండ్రాయి గొల్లపల్లే గ్రామాల్లోని మన ఊరు, మన బడి కార్యక్రమంలో భాగంగా ఆయా ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. పాఠశాలల పరిసరాలను మల విసర్జన గదులు, మంచినీటి సౌకర్యం, పాఠశాలల భద్రత వంట గదులు పాఠశాల ఆవరణలోని పరిశుభ్రత విద్యార్థులకు గల సౌకర్యాలు గల పలు అభివృద్ధి పనులపై క్షుణ్ణంగా పరిశీలించారు. గొల్లపల్లి ప్రభుత్వ పాఠశాలలోనే నిర్వహిస్తున్న గ్రామపంచాయితీ కార్యాలయాన్ని తక్షణమే తీసివేయాలని స్థానిక సర్పంచ్ మల్లేశంను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గోపి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం స్థానిక సర్పంచ్‌లు, ఎంపీటీసీలు విద్యాకమిటీ చైర్మన్లు కలిసి గ్రామాభివృద్ధిలో భాగంగా పాఠశాలలను కూడా అభివృద్ధి పర్చుకోవాలని విద్యార్థులకు ఉపాధ్యాయులకు అసౌకర్యాలకు గురికాకుండా వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని పాఠశాలల చుట్టూ కాంపౌండ్ వాల్స్ నిర్మించాలని ప్రతి పాఠశాలలో సీసీ కెమెరాల నిఘా ఏర్పాట్లు చేయాలని పిల్లల పౌష్టికమైన ఆహారం అందించాలని మంచినీటి సమస్యపై తమకు ఎలాంటి ఫిర్యాదులు రాకూడదని, అన్ని పాఠశాలలో మిషన్ భగీరథ మంచినీరు అందించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న నిధులను వేరే వాటికి ఖర్చు చేయకూడదని ఆయ పాఠశాలలకు మాత్రమే ఖర్చు పెట్టాలని ఎంపీటీసీ సర్పంచ్‌లకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌లు, గూడ కుమారస్వామి, మల్లేశం ఎంపీడీఓ కొమురయ్య, ఇంచార్జ్ తహశీల్దార్ రాజేశ్వర్‌రావు, సంగెం మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కందకట్ల నరహరీ, విద్యాకమిటీ చైర్మన్ మడత కేశవులు, డీఈ, ఏఈ ఆయా గ్రామాల ఉపసర్పంచ్‌లు వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు ఉపాధ్యాయులు, తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి మాదిగలపై చిన్నచూపు తగదు

**మాదిగ హక్కుల దండోర రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునిల్ మాదిగ**

*ఎల్కతుర్తి ప్రభాతవార్త డిసెంబర్ 27:*

రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మాదిగలపై చిన్న చూపు చూస్తున్నాడని మాదిగ హక్కుల దండోర రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునిల్ మాదిగ అన్నారు. ఈ సంధర్బంగా మండల కేంంద్రంలో ఏర్పాగు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో రాష్ట్రంలో మార్పులు జరగబోయే మంత్రి వర్గ విస్తరనలో మాదిగలకు సముచిత స్థానం కల్పించాలని తెలంగాణ ఉద్యమంలో మాదిగల పోరాటం మరవరాదని అన్నారు. మాదిగలను ఓట్టకోసం వాడుకుని వదిలేయడం పరిపాటయ్యిందనా ప్రస్తుతం అలాంటి పరిస్థితి తేదని రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రకారం సమన్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న ఎన్నికల్లో ఓట్లతో బుద్ధి చేబుతామని రాష్ట్రంలోని మాదిగలు సంఘాలకు అతీతంగా ఏకమై గుణపాటం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కన్వీనర్ ఎలుకటి జనార్ధన్ మాదిగ, జిల్లా అధ్యక్షుడు ఎర్రోల్ల సరేష్ మాదిగ, మండలాధ్యక్షుడు పెండ్యాల ఆనంద్ పాల్ మాదిగ, నాయకులు చదిరం సురేష్ మాదిగ, తాల్లపల్లి కుమారస్వామి మాదిగ, సప్పి పాపన్న మాదిగ, కాంపల్లి సమ్మయ్య మాదిగ, చేరాలు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మేల్యే సహాయ సహాకారాలు మరవలేనివి

*ఎల్కతుర్తి ప్రభాతవార్త డిసెంబర్ 27:*

మండల కేంద్రంలో స్థానిక ఎంపిడివో కార్యలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీముబారఖ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో హాజరైన నాయకులు మంగళవారం పిఆర్‌టియు హన్మకోండ జిల్లా రావుల కార్ వెంకటేశ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మేల్యే సతీష్ కుమార్‌ను, జిల్లా చైర్మన్ మారెపల్లి సధీర్ కుమార్‌లను శావాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ పిఆర్‌టియు అధ్యక్ష ఎన్నికకు సహకరించిన ఎమ్మేల్యే సతీష్ కుమార్‌కు, రాష్ట్ర జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియ జేశారు. రాష్ట్రంలో నిరుధ్యోగులు ఎదురుకుంటున్న సమస్యల పట్ల గ్రూప్ వన్, గ్రూప్ టు. గ్రూప్ త్రీ లాంటి ప్రభుత్వ ఉధ్యోగాలను ప్రభుత్వం భర్తీ చేయాలని అన్నారు. ప్రభుత్వ ఉధ్యోగ విధానాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు ఫోయి నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్థానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల జిల్లా నాయకులు. సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు మిషన్‌లు, దుప్పట్లు పంపిణీ

## మంత్రి పువ్వాడ



*ఖమ్మం కార్పొరేషన్, డిసెంబర్ 27, ప్రభాతవార్త :*

స్థానిక 41వ డివిజన్ చెరువు బజార్‌లో కుట్టు మిషన్‌లు, దుప్పట్లను మంగళవారం మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పంపిణీ చేశారు. సత్యమార్గం సొసైటీ సర్వీసెస్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చి వారికి తానా తరుపున సామినేని ఫౌండేషన్ చైర్మన్ సామినేని రవి సమకూర్చిన 33 కుట్టుమిషన్‌లను మంత్రి పువ్వాడ జఅయ్‌కుమార్ చేతుల మీదుగా ఆయా కుట్టు మిషన్‌లు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక వృద్దులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా తానా ఫౌండేషన్ చైర్మన్ యర్లగడ్డ వెంకటరమణ పాల్గొనగా స్థానిక కార్పొరేటర్ కర్నాటి క్రిష్ణ అధ్యక్షత వహించారు. మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్, కార్పొరేటర్ మాడురి ప్రసాద్, ఆళ్ళ నిరిషారెడ్డి, దాదే అమృతమ్మ, శ్రీలక్ష్మీ, స్థానిక సమన్వయకర్త బండి నాగేశ్వరరావు, నాయకులు మోహబూబ్ అలీ, అన్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు పరుశురామవతారము

## -వామనవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన భద్రాద్రి రాముడు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో మంగళవారం శ్రీస్వామి వారు వైకుంఠ ఏకాదశిఅధ్యయనోత్స వాలను పురస్కరించుకుని దశవతారాలలో భాగంగా ఐదవ అవతారమైన వామనవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవస్థానం అర్చకులు,అధికారులు ఉదయాన్నే మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ వామనవతారంలో ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి వారి ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా కళ్యాణం జరిగే మిథిలాస్టేడియంకు తీసుకుని వచ్చారు. వామనవతారంలో ఉన్న భద్రాద్రి రాముడిని



భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని కన్నులారా వీక్షించారు. మహారాజభోగం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం తిరువీధి సేవ జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మధ్యాహ్నం హరికథ కాలక్షేపాన్ని నిర్వహించారు. బుధవారం స్వామి వారు పరశురామవ తారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

**-పరుశురామవతారం విశిష్టత**

వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాల సందర్భంగా నేడు బుధవారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారు పరుశు రామవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. శ్రీమహావిష్ణువు జమదగ్ని అనే మహర్షికి కుమారుడై అవతరించి పరుశురాముడు అని పిలువబడుతూ దుష్టుడైన కార్తవీర్యార్జునుని, దుర్మార్గులైన రాజులను ఇరవైఒక్కమారు దండెత్తి సంహరించాడు. ధర్మాన్ని స్థాపించాడు. శుక్రగ్రహ బాధలున్నవారు ఈ అవతారాన్ని దర్శించడం వలన శుభ ఫలితాలను పొందుతారని వేదపండితుల ఉవాచ.

# 5వ విడత రైతులకు రూ. 7,676.061కోట్లు

## రైతులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పువ్వాడ

*ఖమ్మం కార్పొరేషన్, డిసెంబర్ 27, ప్రభాతవార్త :*

గత వానాకాలం 65లక్షల మంది అర్హులైన రైతులకు రూ. 7,434.67కోట్లు రైతుబంధు నిధులు ప్రభుత్వం సిద్దం చేసిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ జఅయ్‌కుమార్ స్పష్టం చేశారు. రేపటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా రైతుల ఖాతాల్లో నగదు జమ చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారని రైతులందరికి మంత్రి పువ్వాడ శుభాకాంక్షలు తెలిపారు. అన్నం పెట్టే అన్నదాత యాచించే స్థితిలో కాదు.... శాసించే స్థానంలో ఉండాలన్నది ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్ష అని అన్నారు. రైతు కేంద్రంగా పాలన



సాగుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, తెలంగాణ పథకాలు దేశమంతా అమలు చేయాలని రైతులు నినదిస్తున్నారని పేర్కొన్నారు. రైతుబంధు, రైతుభీమా, సాగుకు 24గంటలు ఉచిత కరెంటు, సాగునీళ్ళు రైతుల హక్కు అని అన్నారు. దేశాన్ని పాలిస్తున్న పాలకులకు రైతుల పట్ల చిత్తశుద్ది లేదని, అబద్దపు హామీలతో గద్దెనెక్కిన కేంద్ర ప్రభుత్వం ఎనిమిదన్నరేళ్లయినా ఒకే స్పష్టమైన వ్యవసాయ విధానాన్ని రూపొందించలేకపోయారని పేర్కొన్నారు. ఉపాధి హామీకి వ్యవసాయం అనుసంధానం 60ఏళ్ళు నిండిన రైతులకు ఫించను, పంటలకు మద్దతుధరల విషంలో స్వామినాథన్ కమిటీ సాఫార్సుల అమలు, 2022నాటికి రైతుల ఆదాయం రెట్టింపు వంటి హామీల విషయంలో దేశ రైతాంగాన్ని దారుణంగా మోసం చేశారని ధ్వజమెత్తారు. రైతుల విషయంలో పాలకుల దృక్పదం మారాలని, రేపటి నుండి 10వ విడత రైతుబంధు నిధులు విడుదల సందర్బంగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు.

# సీఎస్‌ను కలిసిన ఎమ్మెల్యే వనమా

*కొత్తగూడెం, డిసెంబర్ 27 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం నియోజవకర్గంలోని భూనిర్వాసితులు, ఎస్ఆర్‌టీ, వనమా నగర్, మాయాబజార్, కిరోసిన్‌బంక్ రైల్వే భూ నిర్వాసితుల సమస్యలపై సీఎస్ సోమేష్‌కుమార్‌ను ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లో ప్రభుత్వ చీఫ్ సెక్రటరీని కలిసి పుష్పగ్రుచ్చాన్ని అందించారు. బాధితులను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను విన్నవించారు. దీనిపై స్పందించిన సీఎస్ వెంటనే సీసీఎల్ఏ రజత్‌కుమార్ షైనీ భూ నిర్వాసితులకు స్థలాలు కేటాయించాలని ఆదేశాలు జారీ చేశారు. త్వరలోనే అందరికీ ఇంటి స్థలాలు కేటాయిస్తారని ఎమ్మెల్యే వనమా తెలిపారు.



# సింగరేణి దర్శణ్ ప్రారంభం

## - తొలి అడుగుగా రామగుండం గనులు, ఎస్‌టీపీపీ సందర్శన

## - ప్రారంభించిన డైరెక్టర్ బలరాం

*కొత్తగూడెం, డిసెంబర్ 27 - ప్రభాతవార్త:*

దక్షిణ భారతదేశంలో ప్రగతి వెలుగులకు మూలకారణమైన సింగరేణి సంస్థ తెలంగాణలో అతి పెద్ద పరిశ్రమ అని, ఇక్కడి గనుల్లో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి, పర్యావరణ హిత చర్యలు తిలకించి ఆస్వాదించదగినవని, తెలంగాణ ఆర్టీసీ ఈ కేంద్రాలను పర్యాటక ప్రాంతాలుగా గుర్తిస్తూ సింగరేణి దర్శణ్ పేరుతో పర్యాటక యాత్రను ఏర్పాటు చేయడం ఎంతో





సంతోషంగా ఉందని సింగరేణి డైరెక్టర్ బలరాం అన్నారు. హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో ఆయన ఈ బస్సును ప్రారంభించారు. సంస్థ సీఎండీ ఆదేశాల మేరకు జీడీకే 7 ఎల్ఈపీ గనిలోను, సింగరేణి థర్మల్ పవర్ స్టేషన్, మైన్స్ రెస్క్యూ స్టేషన్లలో ప్రయాణీకుల కోసం అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ప్రజలందరూ బొగ్గు గనుల్లో బొగ్గు వెలికితీతను, విద్యుత్ తయారీ ప్రక్రియను తెలుసుకోవడానికి ఈయాత్ర దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ... సింగరేణి దర్శణ్‌తో పాటు మున్ముందు మరిన్ని సందర్శణీయ స్థలాలతో ప్యాకేజీలను తీసుకురానున్నట్లు చెప్పారు. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ... సింగరేని దర్శణ్ బస్సు బుధవారం ఉదయం 6 గంటలకు జేబీఎస్ నరుంచి బయల్దేరుతుందని అనర్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన సింగరేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యార్ది అభ్యసన, విద్యా సామర్థాలను పరిశీలించిన : ఎంఈవో

*తిరుమలాయపాలెం,డిసెంబర్ 27, ప్రభాతవార్త :*

విద్యార్థులలో కనీస అభ్యసన సామర్ద్యాలను, విద్యా ప్రమాణోలను పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం తొలిమెట్టు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని మండల విద్యాశాఖాధికారి బీవీ రామాచారి మంగళవారం పేర్కొన్నారు. తొలిమెట్టు కార్యక్రమం అమలు, లక్ష్యసాధనలో భాగంగా తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు, కాకరవాయి, బీరోలు, జల్లేపల్లి, సుబ్లేడు, పాతర్లపాడు, గోల్‌తండా ప్రాథమిక పాఠశాలలను మంగళవారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. దీనిలో భాగంగా పాఠశాల నిర్వహణ ఉపాధ్యాయుల తరగతి గది బోధనలు, విద్యార్థుల స్పందన, ప్రజ్ఞను పరిక్షించారు. పాఠశాలలోని ప్రతి విద్యార్ది అభ్యసన, విద్యాసామార్ద్యాలను పరిశీలించారు. ఈ సందర్బంగా విద్యా ప్రమాణాల పెంపుదలపై చేపట్టవల్సిన విషయాలను పాఠశాల ఉపాధ్యాయులతో చర్చించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధరావత్ శ్రీను, జయరాం, అపర్ణ, విజయకుమారి, మాధవి తదితరులు పాల్గొన్నారు.



# త్యాగాలకు నిలువుటద్దం బి.ఎస్.రెడ్డి

## -ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



**నర్సంపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త**
త్యాగాలకు నిలువుటద్దం బి.ఎస్.రెడ్డి అని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు మాజీ ఎంపీ అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి జీవితం త్యాగాలకు నిలువుటద్దమని ఆయన ఆశయ సాధన నేటి కమ్యూనిస్టు కార్యకర్తల లక్ష్యం కావాలని ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు.మంగళవారం ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ కమిటీ అధ్వర్యంలో అమరజీవి భీమిరెడ్డి నరసింహారెడ్డి శతజయంతి వార్షికోత్సవాల సందర్భంగా జనవరి 9న హైదరాబాద్‌లో నిర్వహించే సభ గోడ పత్రికలను నర్సంపేటలోని ఓంకార్ భవన్‌లో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఆనాడు భూమి భుక్తి చాకిరి విముక్తి కోసం నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా ప్రజలందరికీ మేలుకొల్పి పోరుబాటు పట్టించి అనేక అష్ట కష్టాలు ఎదుర్కొని లక్షల ఎకరాల భూములను పంచి గ్రామాలకు విముక్తి చేసి కడవరకు కష్టజీవుల పక్షాన నిలిచిన అమరజీవి బి.ఎస్.రెడ్డి జీవితం నేటి కమ్యూనిస్టు కార్యకర్తలకు ఎంతో ఆచరణీయమని తెలిపారు.ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యుడిగా భీమిరెడ్డి నరసింహారెడ్డి పార్టీకి ఎంతో సేవ చేశారని ఈ క్రమంలో సామాజిక వర్గ పోరాటాలను నిర్మించేందుకు కృషి చేశారని అసెంబ్లీ టైగర్ అమరజీవి మద్ది కాయల ఓంకార్ అడుగుజాడల్లో పార్టీ విస్తరణకు తోడ్పాడ్డాడని ఆయన ఆశయ సాధన నేటి ఎంసిపిఐ(యు) కార్యకర్తల లక్ష్యమని ఆ దిశలోనే ఆయన ఆదర్శాలను త్యాగాలను నెమరువేసుకునేందుకు శత జయంతి వార్షికోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఈ క్రమంలో జనవరి 9న హైదరాబాద్‌లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సభ ఏర్పాటు చేసినట్లు సామాజిక న్యాయం సమ సమాజం కోరుకునే ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నాగెల్లి కొమురయ్య, కుసుంబ బాబురావు, వంగల రాగసుధ, డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్, సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, జిల్లా డివిజన్ కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం, కలకోట్ల యాదగిరి, దామ సాంబయ్య, జన్ను రమేష్, బత్తిని కుమారస్వామి, అనుమాండ్ల రమేష్, మోటం సురేష్, కుక్కల యాకయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యాధికారమే ప్రధాన లక్ష్యం

**నర్సంపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త**
బహుజన రాజ్యాధికారమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలని ఆర్‌పిఐ రాష్ట్ర కార్యదర్శి జన్ను సాంబయ్య అన్నారు. నర్సంపేట వల్లభ్ నగర్ అంబేద్కర్‌లో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండ ియా అంబేద్కర్(ఆర్‌పిఐ) (ఎ) వరంగల్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఎం.డి సాధిక్ అధ్య క్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథు లుగా ఆర్‌పిఐ (ఎ) రాష్ట్ర కార్యదర్శి జన్ను సాంబ య్య మరియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండ్ర



కుమా ర్, హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు జన్న వరం లక్ష్మి హాజరైన ఈ సమావేశాన్ని ఉద్దేశించి జన్ను సాంబయ్య మాట్లాడుతూ రాబోయే 2024 లో జరిగే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని స్థానాలల్లో ఆర్‌పిఐ ఎ పార్టీ అభ్యర్థులను బరిలో దింపి అంబేద్కర్ కోరుకున్న బహుజన రాజ్యాధికారమే ప్రధాన లక్ష్యంగా బహుజన వర్గాల ప్రజలందరూ ముందుకు రావాలని పిలుపునిస్తూ ఈసందర్భంగా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అంబేద్కర్ ఆర్‌పిఐ ఎ వరంగల్ జిల్లా హడక్ కమిటిని ఎన్నుకోవడం జరిగింది.ఎన్నికైన వారి వివరాలు:ఎండీ.సాధిక్ జిల్లా అధ్యక్షుడు, జిల్లా ఉపాధ్యక్షులుగా రుద్రారపు హేమలత, బుర్రి సాంబలక్ష్మి, వేముల పద్మ, జిల్లా ప్రధాన కార్యదర్శులుగా ఎం.డి ఫర్జాన, బొల్లం సంధ్య, జిల్లా సహాయ కార్యదర్శులుగా ఎడ్ల రవి, గోవిందుల రవి, వల్లెపు శోభలను,మరియు ఈ కమిటీకి గౌరవ సలహాదారులుగా మధుబాబు లను ఎన్నుకోవడం జరిగింది.

# అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ పరీక్షఫీజు గడువు ఖరారు

**నర్సంపేట. డిసెంబర్ 27, ప్రభాతవార్త**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యా లయం డిగ్రీ 1,3,5, సెమిస్టర్లకు సంబంధించిన పరీక్ష ఫీజు గడువును యూనివర్సిటీ ఎగ్జామి నేషన్ బ్రాంచ్ షెడ్యూల్‌ను ఫిబ్రవరి 18,01, 2023 చివరి తేదీగా సర్క్యూలర్ ఇవ్వడం




జరిగిందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట ప్రిన్సిపాల్ తోట రమేష్ మరియు కో ఆర్డినేటర్ డాక్టర్ జె.లకన్ సింగ్ మంగళవారం సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులు నేరుగా యూనివర్శిటీ వెబ్సైటు ద్వారా ఇంటర్నెట్ సెంటర్‌లో మరియు మీ సేవ కేంద్రాలలో వెబ్సైట్ ద్వారా ఫీజు చెల్లించాలన్నారు.అలాగే కంట్రో లర్ ఆఫ్ ఎగ్జామినేషన్ బ్రాంచ్ పరీక్షకు సంబంధించిన సెమిస్టర్ షెడ్యూల్‌ను విడుదల చేయడం జరిగింది.ఫస్ట్ ఇయర్ ఫస్ట్ సెమిస్టర్ 11,02, 2023 నుండి 17,02, 2023 వరకు రెండవ సంవత్సరం మూడవ సెమిస్టర్ అనగా 20,02, 2023 నుండి 26,02,2023 వరకు మూడవ సంవత్సరం, 5వ సెమిస్టర్ 27,02,2023 నుండి 06,03,2023 వరకు పరీక్షలు నిర్వ హించడం జరుగుతున్నదని స్టడీ సెంటర్‌లో కో ఆర్డినేటర్ డాక్టర్ జె.లకన్ సింగ్ మాట్లాడుతూ ఎగ్జామ్స్ ఫీ చెల్లించిన విద్యార్థులు అందరూ సకాలంలో పరీక్షలకు సన్నద్ధం కావాలని తెలిపారు.ఇతర వివరాలకు అధ్య కేంద్రంలో సెల్ నెం.7382929577 ను సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్.సత్యనారాయణ, డాక్టర్ విష్ణుకుమార్, ఎం సమ్మయ్య, డాక్టర్ బి రమేష్, డాక్టర్ ఐ.శివ నాగ శ్రీను, పి తాగాయా, డాక్టర్ సుమతి, డాక్టర్ ప్రస్తున్న, డాక్టర్ ఆర్ కుమారస్వామి, ఎం. నరేందర్, నాన్ టీచింగ్ ఏవో స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఏట్టకేలకు మంజూరి అయిన నిధులు

**- వార్త కథనంతో చొరవ చూపిన ఎమ్మెల్యే పెద్ది**
**- హర్షం వ్యక్తం చేసిన మండల ప్రజలు**

నల్లబెల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త
ఈ నెల 5న వార్త పత్రికలో మండలంలోని రేలకుంట, ములుగు జిల్లా మహ్మద్‌గౌస్‌పల్లి మధ్య ఉన్న రహదారిని ఉన్నటువంటి కల్వార్టు పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో దీనిపై ఈ కల్వార్టుకు మోక్షం ఎప్పుడు అని ప్రచురితం కథనం కాగా ఈ కథనానికి స్పందించిన నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఈ ఇరు గ్రామాల మధ్య ఉన్నటువంటి రెండు కల్వార్టుల నిర్మాణం కోసం రెండు కోట్ల పదిలక్షల


ఈ కాల్వర్టుకు మోక్షం ఎప్పుడు

రూపాయల నిధులను మంజూరి చేయించాడు. మరొక వంతెన నిర్మాణం కోసం రూపాయలు కోటి 90లక్షల నిధులను సైతం మంజూరి చేయడంతో ఎట్టకేలకు వార్త కథనానికి స్పందించిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నిధులు విడుదల చేయడంపై మండల ప్రజలు రాజకీయాలకు అతీతంగా హర్షం వ్యక్తం చేస్తూ ప్రభాతవార్తకు అభినందనలు తెలియజేశారు. వార్త కథనంతో సుమారు మూడు కోట్ల నిధులు మంజూరై అయి కల్వార్టు నిర్మాణ పనులతో పాటు వంతెన నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానుండగా పలువురు సంతోషం వ్యక్తం చేశారు.

# నర్సంపేట వార్త

## పొదుపు చేయడం అలవర్చుకోవాలి



**దుగ్గొండి, డిసెంబర్ 27, ప్రభాతవార్త**
నెలలో సంపాదించిన సంపాదనను ఒక రోజు పొదుపు చేసుకుంటే వృద్ధాప్యంలో ఆనందంగా జీవించవచ్చునని చైతన్య పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడు అనుమాండ్ల ఈశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో ఓర్సు కిషన్ మృతి చెందారు. మృతుడు భార్య ఓర్సు పద్మకు పొదుపు సంఘం ఆధ్వర్యంలో బోనస్, ఇన్సురెన్స్ రూపాయలు 91947 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పురుషుల సంఘంలో సభ్యత్వం పొంది తక్కువ వడ్డీతో రుణాలను పొందవచ్చన్నారు. ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల వద్దకు వెళ్లి ఎక్కువ వడ్డీతో రుణాలు పొందవద్దన్నారు. సంపాదించిన సంపాదనను ఒక రోజు పొదుపు చేసుకుంటే వృద్ధాప్యంలో ఎవరిపైన ఆధారపడకుండా సు:ఖంగా జీవించవచ్చన్నారు. గ్రామాల్లో పొదుపు సంఘాలను భలోపేతం చేసే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కూడూరు అశోక్, కూచన రాజేందర్, కూనూరు సతీష్‌కుమార్, నల్లగొండ కోటి, కొలిపాక రమేష్, సొడారపు కొమురెల్లి, గణకుడు దండు కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడిపై పోలీసు దాడి బాదాకరం

**నల్లబెల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త**



ఓ దివ్యాంగుడిపై పోలీసు దాడి చేయడం బాదాకరమని ఆ పోలీస్ కాని స్టేబుల్‌పై సంబందిత ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి వరంగల్ జిల్లా అధ్యక్షుడు అడ్డ రాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెం పట్టణంలోని సూపర్‌బజార్‌లో తోపుడుబండిపై టిఫిన్ సెంటర్ నిర్వహిస్తున్న శంకర్‌నాయక్ రోజువారి కూలి పనితో జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో తరుచు ఈ తోపుడు బండి వద్ద టిఫిన్ తింటున్న కానిస్టేబుల్ నాగేశ్వర్‌రావు డబ్బులు ఇవ్వకుండా బెదిరించే వాడని దీనిపై పలుమార్లు శంకర్‌నాయక్, మా యజమానికి నేను ఎలా సమాదానం చెప్పాలి సార్ మీరు డబ్బులు ఇచ్చి టిఫిన్ తినండి ప్రాదేయ పడినప్పటికి ఆగ్రహం పెంచుకున్న కానిస్టేబుల్ దివ్యాంగుడు అని చూడకుండా శంకర్‌నాయక్‌పై దాడి చేసి బెదిరింపులకు గురి చేశాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు మరోమారు టిఫిన్ డబ్బులు అడిగినట్లయితే తోపుడు బండిని ఈ సెంటర్లో లేకుండా చేస్తానని మాట్లాడి బెదిరింపులకు గురి చేయడం శోచనీయమన్నారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీస్ కానిస్టేబులే ఇలాంటి చర్యలకు పాల్పడితే ఎవరికి చెప్పుకోవాలని అదేవిధంగా ఫ్రెండ్లీ పోలీస్ అనే పదానికి అర్థం లేకుండా పోతుందని దుయ్యబట్టారు. ఉన్నతాధికారి ముందే కానిస్టేబుల్ దివ్యాంగుడిపై దాడి చేయడం బాదాకరమని వికలాంగుల చట్టం 2016 సెక్షన్ ప్రకారం పోలీస్ కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నట్లు అడ్డరాజు పేర్కొన్నారు.

## సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

**అశ్వాపురం,డిసెంబర్26,ప్రభాతవార్త.**
ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 20వేల రూపాయల చెక్కును సోమవారం అశ్వాపురంకు చెందిన గోగినపల్లి సైదులుకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ చేతులమీదుగా అందజేశారు. వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు సూదిరెడ్డి గోపిరెడ్డి, యువజన విభాగం మండల ప్రచార కార్యదర్శి జూపెల్లి కిరణ్,గొల్లగూడెం బీఆర్ఎస్ పార్టీ శాఖా అధ్యక్షుడు పసుల శివకృష్ణ యాదవ్,సోషల్ మీడియా ప్రచార కార్యదర్శి గజ్జి లోహిత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను నట్టేట ముంచుతున్న కేసిఆర్ ప్రభుత్వం

**కేంద్రం పథకాలను పేరు మార్చుతున్న ప్రభుత్వం**

**కేసిఆర్ అవినీతి సొమ్మును కక్కించే వరకు నిద్రపోం**

**రైతులకు సబ్సిడీ ఎరువులు, పనిముట్లు ఇస్తుంది కేంద్రమే**

**బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి**

**కిసాన్ మోర్చ రాష్ట్ర మాజీ అధ్యక్షులు నరహరి వేణుగోపాల్ రెడ్డి**

*ములుగు, డిసెంబర్ 27, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత ం విద్యార్థుల తా ్యగాల పునాదులపై గద్దెనెక్కి లేనిపోని హామీలను కురిపించి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రైతులు, ప్రజలకు ద్రోహం చేస్తోందని, రైతులను ముంచుతున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దెదించాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి అన్నారు. బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ములుగు లోని కలెక్టరేట్ ఎదుట మంగళవారం రైతు ధర్నా నిర్వహించారు. కలెక్టరేట్ ముందు భారీ టెంట్లు వేసిన నాయకులు ఆయా మండలాల నుంచి భారీ మొత్తంలో జనసమీకరణ చేశారు. సుమారు 4 గంటల పాటు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. మొదట ములుగు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన రైతు ధర్నాలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతులకు అందిస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాల పేర్లను మార్చి తమ పేర్లు పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం పబ్బం గడుపుతుందని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతుందని, పాలకుల అవినీతి సొమ్మును కక్కిస్తామని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన కార్యక్రమంలో వేలాది మంది హాజరుకావడం చూస్తే రాష్ట్ర ప్రభుత్వం తీరుపై ప్రజలకు వ్యతిరేకత ఉందని ఆయన తెలిపారు. సి.ఎం కేసిఆర్ రైతులకు లేనిపోని మాయమాటలు చెప్పి వాటిని అమలు చేయకుండా ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. రైతులకు లక్ష రూపాయల లోపు రుణమాఫీ చేయకుండా బ్యాంకుల నుండి వడ్డీలు పెరిగి ఆత్మహత్యలు చేసుకునే స్థాయికి దిగజార్చారని ఆయన పేర్కొన్నారు. 37 మంది ఇతర పార్టీల నుంచి ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిన సిఎం కేసిఆర్ సెకండ్ సేల్ గా ఉన్న నలుగురు ఎమ్మెల్యేలను బిజెపి వాళ్లు కొనడానికి ఎరవేశారనడం సిగ్గుచేటని ప్రేమెందర్ రెడ్డి అన్నారు. రాజీనామా చేయకుండానే ఎమ్మెల్యేలను కొని మంత్రి పదవులు కట్టబెట్టి నీచ రాజకీయాలు చేసే బీఆర్ఎస్ నేతలకు కొనుగోళ్లు పై మాట్లాడే హక్కు లేదన్నారు. హుజురాబాద్, దుబ్బాకల్లో ప్రజల తీర్పు శ్రేష్టమైనదని, అదేవిధంగా మునుగోడు లో సైతం అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి స్వల్ప మెజార్టీతో ఓడి ప్రజల్లో గెలుపొందారని ఆయన తెలిపారు. యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఎగనామం పెట్టారని, కేంద్ర ప్రభుత ్వం మేకిన్ ఇండియాత్ యువత దారి చూపిస్తుందని పేర్కొన్నారు.

**రైతులకు సబ్సిడీ ఎరువులు, పనిముట్లు ఇస్తుంది కేంద్రమే...**

**కిసాన్ సెల్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు నరహరి వేణుగోపాల్ రెడ్డి**

రాష్ట్రంలో దొంగల ప్రభుత్వం నడుస్తుందని, కేంద్రం ఉపాధి హామీ కింద నిధులు ఇస్తే మిషన్ కాంపొనెంట్ ద్వారా ఖర్చు చేయకుండా నిధులు కాజేస్తున్నారని బిజెపి అనుబంధ కిసాన్ సెల్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు నరహరి వేణుగోపాల్ రెడ్డి అన్నారు రూ. 151 కోట్లు కేంద్రం వెనక్కి ఇవ్వాలని ఆదేశించడంతో రాష్ట్రంలో సర్పంచులకు తప్పుడు సంకేతాలు ఇస్తూ నెపాన్ని కేంద్రంపై నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. 15 వ ఆర్థిక సంఘం నిధులను డైరెక్టుగా జీపీలకు ఇవ్వాలని చూస్తుంటే అక్కడ కూడా అకౌంట్ ఫ్రీజింగ్ లు పెడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ద్వారా వరి, పత్తి పంటలకు రూ. 45 వేలు, రూ. 35 వేలు రుణాలు ఇస్తుందని, కానీ అదికూడా ఇవ్వనివ్వడం లేదన్నారు. వన్ ఇండియా వన్ యూరియా పథకం ద్వారా యూరియా, డీఏపీ, సూపర్ ఎరువులకు సబ్సిడీ ఎరువుల ద్వారా లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. ధరణితో రైతుల జీవితాలను సిఎం కేసిఆర్ ఆగం చేశారని, వందల ఎకరాల భూములను వెబ్ సైట్‌లో కనిపించకుండా చేశారని, తెలిపారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గ్రామగ్రామాన తెలియజెప్పి వచ్చే ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేస్తూ అధికారమే లక్ష్యంగా పనిచేయాల్సి న అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి ములుగు జిల్లా ఇంచార్జి బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర కృష్ణవేణి నాయక్, గిరిజన మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ, గిరిజన మోర్చ పాలసీ రీసెర్ట్ కన్వీనర్ భూక్య రాజు నాయక్, నియోజకవర్గ నాయకులు భూక్య జవహర్ లాల్, జిల్లా ప్రధానకార్యదర్శి నగరపు రమేష్, గాజుల కృష్ణ, అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ తక్కల్లపల్లి దేవెందర్ రావు, జిలా ్ల నాయకులు అడప బిక్షపతి, ఏనుగు రవీందర్ రెడ్డి, కొండూరు నరేష్, అల్లె జనార్ధన్, శీలమంతుల రవీంద్రచారి, శివగాని స్వప్న, కర్ర సాంబశివరెడ్డి, మేడిశెట్టి ఓం రా, పోదెం రవీందర్, జాడీ లక్ష్మి, దొంతి రెడ్డి వాసుదేవా రెడ్డి, జినుకల క్రిష్ణాకర్ రావు, కొత్త సురే ందర్, చందా జ్యోతి, మహ్మద్ పాషా, రాయకంటి పరమేశ్వర్, కావేరి అర్జున్, చల్లూరి మహేందర్, జాడీ రామరాజు నేత, పోరిక ఉత్తం కుమార్, రుద్రారపు సురేశ్, ఇమ్మడి రాకేశ్ యాదవ్, మద్దినేని తేజరాజు, మల్లెల రాం బాబు, లోడే శ్రీను, వెంకన్న, బోడ నవీన్, కోయిల కవిరాజు, ఒజ్జల కిరణ్, గద్దెల రఘు, గాలి వేణు, గాదం కుమార్, మహ్మద్ మీరా, కారుపోతుల యాదగిరి గౌడ్, జంగా హన్మంత రెడ్డి, గంగిశెట్టి రాజ్ కుమార్‌లతో పాటు సుమారు 1200 మంది కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



## కోట్ల నిధులు ... నిర్లక్ష్యపు పనులు !!

**-రోడ్డు విస్తరణ లేకపోవడంతో తరుచూ ప్రమాదాలు**

**-నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హైవే శాఖ అధికారులు**

**-తాడ్వాయి క్రాస్ నుండి హరిత హోటల్ దాక పనుల జాడలేదు**

**-పట్టింపులేకుండా చూస్తు కాంట్రాక్టర్ వ్యవహారం**

**-తాడ్వాయి క్రాస్‌రోడ్డులో టూరిస్టు వాహనాన్ని ఢీ కొన్న లారీ**

**-పనులు చేపట్టక మూలుకుతున్న రూ.12కోట్ల నిధులు**

**-రోడ్డును విస్తరణ చేస్తేప్రమాదాలు నివారణ ఉండేవి**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

ఏజెన్సీ ప్రాంతమైన తాడ్వాయిలో రోడ్డు విస్తరణకు రూ.12కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. రోడ్డు ఇరుకుగా ఉండడంతో రోడ్డు ప్రమాదాలు తరుచూ జరుగుతున్నాయి. తాడ్వాయి క్రాస్‌లో మల్లూరుగుట్ట సందర్శనకు వెళ్తున్న మినీ టూరిస్టు వాహనాన్ని లారీ ఢీ కొట్టింది. తాడ్వాయిలో ఆగి ఉన్న వాహనాన్ని ఢీ కొట్టగా ముందు భాగం నుజ్జు నుజ్జు అయ్యింది. డ్రైవర్‌తో సహా వాహనంలో ప్రయాణిస్తున్న 12 మంది విహారయాత్రికులకు తీవ్రగాయాలయ్యాయి. మంగళవారం తెల్లవారుజామున సంఘటన చోటుచేసుకుంది. వేములవాడలోని సిరిసిల్లాకు చెందిన కొందరు వ్యక్తులు మినీ బస్సులో మంగపేటకు బయలుదేరారు. మల్లూరుగుట్టను సందర్శించి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకునేందుకు వస్తున్నారు. తాడ్వాయికి చేరేలోగా ఎదురు వస్తున్న లారీ ఢీ కొట్టింది. ఈ క్రమంలో ఏటూరునాగారం వైపు నుండి హన్మకొండకు వెళ్తున్న ధాన్యం లారీ ఆగి ఉన్నవాహనాన్ని ఢీ కొట్టడంతో భారీ ప్రమాదం తప్పింది. తీవ్రగాయాలు అయిన క్షతగాత్రులు కిందపడిపోయారు. ఈ విషయాన్ని చూసిన పోలీసులు క్షతగాత్రులను తాడ్వాయిలోని ఆసుపత్రికి చేర్చారు. ప్రథమ చికిత్స అనంతరం వారిని ములుగు ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసు అధికారులు ధాన్యం లారీని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్ పోలీసుల అదుపులో ఉన్నాడు. రోడ్డు విస్తరణ లేకపోవడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని అంటున్నారు. రోడ్డు విస్తరణ చేపట్టేందుకు ప్రభుత్వం రూ.12కోట్లను మంజూరు చేయగా కాంట్రాక్ట్ పనులు చేపట్టగా నిర్లక్ష్యం చేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు కూడా పట్టింపులేకుండా ఏడాది కావస్తున్న నిధులు మూలుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. దీంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరకుండా నీరు గారిపతుందని అంటున్నారు.






## విభజన చట్టం హామీలను నెరవేర్చని కేంద్ర ప్రభుత్వం

**ట్రైబల్ యూనివర్శిటీ ఏర్పాటులో పట్టింపు లేదు**

**తెలంగాణ రాష్ట్రాభివృద్ధి పట్టని బిజెపి ప్రభుత్వం**

**గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్**

**వెంకటాపూర్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమణా రెడ్డి**

*వెంకటాపూర్, డిసెంబర్ 27, ప్రభాతవార్త :*

విభజన చట్టంలో పేర్కొన్న హామీలను నెరవేర్చకుండా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పై సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందని గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ అన్నారు. రామప్ప దేవాలయం సందర్శన



కోసం రాష్ట్రపతి రామప్పకు ఈ నెల 28 న వస్తున్న సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి అధ్యక్షతన బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాభివృద్ధిని పట్టించుకోవడం లేదని తెలిపారు. ట్రైబల్ యూనివరి ్శటీ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వం అడిగినా భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఇవ్వడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బిజెపి రా ష్ట్ర అధ్యక్షులు యూనివర్శిటీ ఏర్పాటులో ఎందుకు పట్టించుకోవడం లేదని ఆయన తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్శిటీ ఏర్పాటు చేసేందుకు రామప్ప వస్తున్న రాష్ట్రపతి దృష్టికి తాము తీసుకుపోవాలని తాము నిర్ణయంతో ఉన్నామని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే గిరిజన యూనివరి ్శటీని ప్రారంభించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ లో అభివృద్ధే లక్ష్యంగా కేసిఆర్ ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, ఇన్నేళ్లు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి చేసెంది ఏమి లేదని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో వెంకటాపూర్ సర్పంచ్ మేడబోయిన అశోక్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బుల్లెట్ ఓదెలు, బుర్ర సమ్మయ్య, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రామిండ్ల రాజేందర్, మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు సాద యాదగిరి, పోశాల వీరమల్లు, మేడారం బోర్డు డైరెక్టర్ సానికొమ్ము ఆదిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బొంతల రాజు, అమర్ సింగ్, బల్గూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు స్వెటర్లు పంపిణీ

*ఏటూర్‌నాగారం, డిసెంబర్ 27,ప్రభాతవార్త:*

ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ నుంచి చలికాల దృష్ట్యా ఆశ్రమ విద్యార్థినీ, విద్యార్థులకు సరఫరా అయినటువంటి స్వెటర్లను గిరిజన సంక్షేమ పాఠశాలలు మరియు మరియు వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు మంగళవారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అంకిత్ (ఐఏఎస్) ఆదేశాల మేరకు ములుగు జిల్లాకు 6183 స్వెటర్లను పంపిణీ చేయడం జరిగిందని ఏటూర్‌నాగారం ఏసీఎంఓ మరియు పీఎంఆర్‌సీ ఒక ప్రకటనలో పేర్కొనడం జరిగింది. ఇట్టి స్వెటర్లనుతక్షణమేప పంపిణీ చేయాలని ఏసీఎంఓ కోడి రవీంధర్, జీసీడీవో సుగుణ, హాస్టల్ వార్డెన్‌లు మరియు పాఠశాలల ప్రధా నోపా ధ్యాయులకు మంగళవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోడౌన్ ఇంచార్జి మైనర్‌బాబు, నాగేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.



# ఎస్ఎఫ్‌సీ విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలని మంత్రికి వినతి



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 27 ప్రభాతవార్త :** కేయూ విద్యార్థి సంఘాల నాయకులు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు వినతిపత్రం అందచేశారు. కేయూలో ఈ విద్యాసంవత్సరంలో అడ్మిషన్ పొందిన ఎస్ఎఫ్‌సీ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యాన్ని ఎత్తివేస్తూ వీసీ తమ కక్షపూరిత వైఖరితో విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడంలేదని, తెలంగాణ ఉన్న అన్ని విశ్వ విద్యాలయాలలో ఎస ఎఫ్‌సీ విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించినా కేయూ వీసీ మాత్రం నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తూ పేదవిద్యార్థుల భవిష్యత్‌పై చెలగాటమాడుతున్నారన్నారు. నలభైసంవత్సరాల చరిత్ర కలిగిన పోతన హాస్టల్ పునరుద్ధరణ విషయం పట్టించుకోకుండా అమ్మాయిలకు ఇస్తామని ప్రకటన చేస్తే దానిని అమ్మాయిలే పూర్తిస్థాయిలో వ్యతిరేకిస్తున్నారని, గత కొన్నిరోజులుగా విద్యార్థులు నిరసన తెలిపినా మొండి వైఖరి ప్రదర్శిస్తున్నారని, ఎస్ఎఫ్‌సీ విద్యార్థుల భవిషనయత్, పెరిగిన అమ్మాయిల అడ్మిషన్లను దృష్టిలో ఉంచుకుని హాస్టల్ వసతిని అందరికి కల్పించేలా కృషిచేయాలన్నారు. దీనికి స్పందించిన మంత్రి దయాకర్‌రావు విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఎస్ఎఫ్ కెయు అధ్యక్షులు కళ్లెపల్లి ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ స్టాలిన్, అఫ్రోజ్, వేణు, టీవీవీ బాధ్యులు గణేష్, ఎస్ఎస్ఎఫ్ నాస్తిక్ శివ, డీఎస్‌యు వేణు, రమేష్, భగత్, అఫ్రోజ్, రాజేష్ పాల్గొన్నారు.

# ప్రముఖ క్లినికల్ సైకాలజిస్ట్ నిరంజన్‌రెడ్డికి ఘన నివాళి



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 27 ప్రభాతవార్త :** ప్రముఖ క్లినికల్ సైకాలజిస్ట్, మానసిక వైద్యుడు నిరంజన్‌రెడ్డికి మంగళవారం కేయూలో ఘన నివాళులర్పించారు. సైకాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ వల్లూరి రామచంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నిరంజన్‌రెడ్డి సేవలను కొనియాడారు. నిరంజన్‌రెడి ఎంతో మంది సైకాలజిస్టులను తీర్చిదిద్దారని కొనియాడారు. ఆయన లేని లోటు తీర్చలేనిదని అన్నారు. హుజురాబాద్ ప్రాంతానికిచెందిన నిరంజన్‌రెడ్డి ఉస్మానియ యూనివర్శిటీలో చదువుకుని ఉస్మానియా, కాకతీయ యూనివర్శిటీతోపాటు దేశవ్యాప్తంగా అనేకమంది విద్యార్థులను ఉత్తమ సైకాలజిస్టులుగా తీర్చిదిద్దారని తెలిపారు. సైకాలజిస్టులుగా అనేకసమస్యలను ప్రతిపాదించి వాటికి పరిష్కారాలను కనుగొన్నారని పేర్కొన్నారు. ఆయన అకాల మరణం దేశానికితీరని లోటు అన్నారు. కార్యక్రమంలో కేయూ రిటైర్డ్ ప్రొ.గజ్జల రామేశ్వరం, స్టాటిస్టిక్ విభాగాధిపతి జె.శ్రీనివాస్, కేయూ దూరవిద్యకేంద్రం ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ కొట్టెభాస్కర్, పీఆర్వో డాక్టర్ సంగాల ఎఫేమ్ రాజ్, అధ్యాపకులు మాధురి, ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుల ఆత్మహత్యలకు, వారి కుటుంబాల కన్నీరుకు కారణం కేసిఆర్

**- రైతుబందు ఇచ్చి మిగతావి బంధు చేసిన కేసిఆర్ - రైతు రుణాలను మాఫీ చేసే వరకు రుణం ఆగదుర - రైతు నిరసన దీక్షలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ**




**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా రూ.1లక్షలోపు రైతుల రునాలను తక్షణమే మాఫీ చేయాలని, దరణి వైఫల్యాలతో లక్షలాది మంది ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పిరష్కరించాలని, రాష్ట్రంలో ఫసల్ బీమా స్కీంను వెంటనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిఒస్తున్న కార్యక్రమాలలో భాగంగా బుదవారం హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ఆధ్వర్యంలో హన్మకొండ నక్కలగుట్ట వద్ద గల కాలోజి విగ్రహం వద్ద నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా రావు పద్మ మాట్లాడుతూ ప్రతి నిత్యం రైతుల సంక్షేమం కోసం, రైతుల పక్షాన పనిచేస్తున్న వారి కోసం పాటుపడుతున్న ప్రధాన మంత్రి నరేంద్రమోడి చిన్నకారు, సన్నకారు, కౌలు రైతుల కోసం నరేంద్రమోడి కష్టపడుతుంటే కేసిఆర్ మాత్రం కేవలం తన కుటుఒబం కోసమే పనిచేస్తున్నాడన్నారు. ప్రతి పంటకి గిట్టుబాటు ధర అందించిన ఘతన నరేంద్రమోదిదన్నారు. కేంద్ర ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కోసం ప్రతి పైసా ఇచ్చింది, కానీ కేసిఆర్ ప్రభుత్వం ఆ నిధులు మళ్లించి రైతుల రోదనలకు కారణం అవుతుంది. ప్రతి రోజు రాష్ట్రంలో ఏదో ఒక చోట రైతుల ఆత్మ హత్యలు జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరి స్తున్నా రన్నారు. డ్రగ్స్ డాన్‌గా ఎదిగిన కొడుకును. లిక్కర్ రాణిగా ఎదిగిన బిడ్డను కేసుల నుండి కాపాడటంలో ఉన్న శ్రద్ద రైతుల కష్టాలు పరిష్కరించడంలో లేవన్నా రు. రైతుల భూములను దోచుకోవ డానికే దరణిని ప్రవేశపెట్టారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి అప్పులు పుట్టడం లేదు అని ఆర్థిక మంత్రి హరీష్‌రావు మాట్లాడటం సిగ్గు చేటన్నారు. కాజిపేట పీవోహెచ్ నిర్మాణం కోసం ఇవ్వవలసిన మిగిలిన రెండు ఎకరాల భూమిని ఇచ్చిన తర్వాత వరంగల్ పీవోహెచ్ నిర్మాణం కోసం ఇవ్వవలసిన మిగిలిన రెండు ఎకరాల భూమిని ఇచ్చిన తర్వాత వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ మాట్లాడాలన్నారు. కావాలనే పీవోహెచ్ నిర్మాణం కాకుండా ఇక్కడి యువకులకు ఉద్యోగాలు రాకుండా చేస్తున్నారని, రైతుల సమస్యల పరిష్కారించే వరకు బిజెపి పోరాటం ఆగదన్నారు. జిల్లా ఇంచార్జి డా.మురలీధర్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు మర్తినేని ధర్మ రావు, మొలుగూరి బిక్షపతి, బిజెపి రాష్ట్ర నాయకులు రాకేష్‌రెడ్డి, గురు మూర్తి, శివకుమార్, గుజ్జ సత్య నారాయణరావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు దేశిని సదానందం గౌడ్, ఆర్‌పి.జయంత్‌లాల్, కొండి జితేందర్‌రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ తల్లపెల్లి కుమారస్వామి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పుల్యాల రవీందర్‌రెడ్డి, వివిధ మోర్చల విభాగాల రాష్ట్ర నాయకులు కోరబోయిన సాంబయ్య, పెద్ది మమేఒదర్‌రెడ్డి, డా.అశోక్‌రెడ్డి, రామ చంద్రారెడ్డి, మాలోతు నాను నాయక్, జడ్పీసీవీవీ గుజ్జుల వసంత మహేందర్‌రెడ్డి, జిల్లా వివిధ మోర్చాల నాయకులు, మండల డివిజన్ అధ్యక్షులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.







# పీజీ నాల్గవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలు విడుదల చేయాలి




**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 27 ప్రభాతవార్త :** కేయూ పరిధిలో పరీక్ష ఫలితాలు ప్రకటించని తెలుగు, కెమిస్ట్రీ, జువాలజి, ఫిజిక్స్, మ్యాథమెటిక్స్ కోర్సుల పీజీ నాల్గవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను తక్షణమే విడుదల చేయాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థిసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహరావు డిమాండ్ చేశారు. మంగళవారం కాకతీయ యూనివర్శిటీ పీడీస్‌యు ఆధ్వర్యంలో పీజీ నాల్గవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ పి.మల్లారెడ్డికి ప్రతినిధి బృందంగా వినతి పత్రం అందచేశారు. స్పందించిన పరీక్షల నియంత్రణ అధికారి మల్లారెడ్డి మాట్లాడుతూ మరో మూడునాలుగు రోజుల్లో మిగిలి ఉన్న తెలుగు, కెమిస్ట్రీ, ఫిజిక్స్, మ్యాథమెటిక్స్, జువాలజీ విభాగాలలో నాల్గవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కేయూ నాయకులు ప్రవీణ్, యాదగిరి, పవన్‌కళ్యాణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# పేరుకుపోతున్న నగర సమస్యలపై పోరుకు పిలుపునిచ్చిన సిపిఐ

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి. శ్రీనివాసరావు**



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** హన్మకొండ నగరంలో పేరుకు పోతున్న అండర్ డ్రైనేజి వ్యస్థ విద్య వైద్యం ట్రాఫిక్ సమస్యలు అస్తవ్యస్థంగా ఉన్నాయని వీటిని పరిష్కరించడంలో ప్రభు త్వాలు తీవ్రంగా విఫల మయ్యాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.శ్రీనివాసరావు విమర్శించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కమిటీ సమావేశం మంగళవారం సిపిఐ కార్యాలయంలో బాల సముద్రంలో జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి. శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ హన్మకొండ నగరంలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయని డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని 100 ఫీట్ల రోడ్ల మరమ్మత్తులు అధికారుల నిర్లక్ష్యంతో నత్తనడకన సాగుతున్నాయని కాజిపేట బ్రిడ్జి పనులు కూడా వేగంతంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. హనుమకొండ నగరంలో అండర్ డ్రైనేజి వ్యవస్థకు మోక్షం కలగడం లేదని ప్రధాన రహదారులు రోడ్లు చిన్న వర్షాలకే మునిగి పోతున్నాయని వర్షాకాలం రాకముందే ముంపు ప్రాంతాలను రక్షించే విధంగా యుద్ధ ప్రాతిపాదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ విస్తరణకు భలోపేతానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నియోజకవర్గ కార్యదర్శిగా తోట బిక్షపతి, నేదునూరి రాజమౌళి, రాసమల్ల దీన కొట్టుపాక రవి, మౌనిక, శివ, గుంటి రాజేందర్ తదితరులు కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కే. బిక్షపతి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేదునూరి జ్యోతి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ అవతారమెత్తిన పరకాల ఎమ్మెల్యే

**- విమర్శించిన బీజేపి నాయకుడు,మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి**

**నడికూడ,ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేద్రమోడి నాయకత్వంతో తెలంగాణలో బీజేపి పార్టీ అధికారంలోకి వస్తుందని పరకాలలో బీజేపి పార్టీ తరుపున ఎమ్మెల్యేను గెలిపిస్తామని పరకాల మాజీ ఎమ్మెల్యే బీజేపి నాయకుడు మొలుగూరి బిక్షపతి అన్నారు.నడికూడ మండలం కౌకొండ గ్రామంలో పర్యటించారు గ్రామంలోని కొంత మంది మహిళలతో వృద్దులతో మాట్లాడి వారి సమస్యను తెలుసుకున్నారు.స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పట్టించుకోవడం లేదని స్తానిక ఎమ్మెల్యేపై ప్రభుత్వంపై గ్రామ ప్రజలకు వ్యతిరేఖత ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వానికి పన్ను రూపంగా కట్టిన ప్రజల డబ్బుతో ఎమ్మెల్యేలు ఎంపిలు ఎమ్మెల్సీలు ముఖ్యమంత్రి కేసీఆర్ వేల కోట్లు సంపాదించుకుంటున్నారని ప్రజలకు చేసిందేమి లేదని రాబోయే ఎన్నికల్లో మీ ఓటుతో ఎమ్మెల్యేకు ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు.అదే విదంగా గ్రామంలో ఉన్నటువంటి ప్రధాన సమస్య ఊర చెరువును సందర్శించారు.వరా ్షకాలంలో రైతులు ఇబ్బందులు పడుతూ ఈ చెరువును దాటి వ్యవసాయ పనులకు వెళ్ళాల్సి వస్తుందని ఎమ్మెల్యే దృష్టికి పులుమార్లు తీసుకెళ్ళామని రైతులు తెలపడంతో రైతుల సమస్యను పట్టించుకొకపోతే రైతులను ఓటు నైతిక హక్కు ఎమ్మెల్యేకు లేదని వచ్చే ఎన్నికల వరకు ఈ చెరువుపై మినీ బ్రిడ్జి నిర్మాణం చేయాలన్నారు.అదే విదంగా గ్రామంలో 5 సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ ధశలోనే ఉందని పూర్తి చేయాలని అన్నారు.అనంతరం గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..స్తానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కాంట్రాక్టర్ అవతారమెత్తారని వారానికి రెండు సార్లు వెళ్ళి కాంట్రాక్టు పనులకు సంబందించి బిల్లులు తెచ్చుకుంటారని గ్రామాలలో ఉన్న సమస్యలను



పరిష్కరించడం లేదని అన్నారు.పరకాల నియోజక వర్గానికి పట్టిన శని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు..ఎమ్మెల్యే కొన్న భూములకు రోడ్లు వేయించుకుంటున్నారని ప్రజల అవసరాలకు గుర్తించడం లేదని అన్నారు.బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యలు పరిష్కరించే ఆలోచన ఎమ్మెల్యేకు లేదని ఎమ్మెల్యే రాజకీయాలకు పనికి రాడని అన్నారు.నేను ఎమ్మెల్యే ఉన్నపుడు పరిష్కరించిన పనులు కూడా చేయలేదన్నారు. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో వంద శాతం ఇచ్చిన దళిత బందు ఇక్కడ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.ప్రజలు ఈ సారి ప్రభుత్వానికి బుద్ది చెబుతారని రాబోయే రోజుల్లో ప్రధాని నరేంద్రమోడి నాయకత్వంలో తెలంగాణలో బారతీయ జనతా పార్టీ అదికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని పరకాల లో బీజేపి తరుపున ఎమ్మెల్యేను గెలిపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ మెంబర్ మేకల రాజవీరు,గ్రామ కమిటి అద్యక్షుడు ముక్కెర అశోక్,ముక్కెర శ్రీనివాస్,తోట రాజయ్య,మిడిదొడ్డి సురేష్,గోల్కొండ రాజు,రాజెందర్,అల్లె శోభన్‌బాబు,గోల్కొండ శ్రీనివాస్,మన్యం సత్యనారాయణ,బీజెవైఎమ్ కొలనుపాక రేవంత్,సిద్దు,పున్నం,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన సేవాలాల్ సేన

**వరంగల్ ప్రభాతవార్త డిసెంబర్ 27:** సేవాలాల్ మహరాజ్ జయంతి ప్రభుత్వం అధికారికంగా సెలవు దినం ప్రకటించాలని సేవాలాల్ సేన హన్మకొండ జిల్లా కమిటి అధ్యక్షులు కునుసోతు మురళి నాయక్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 15 వ తేదీన సేవాలాల్ మహరాజ్ జయంతి ప్రభుత్వ అధికారికంగా సెలవుదినం ప్రకటించి ఖర్చులకు ప్రతి జిల్లాకు 10 లక్షల రూపాయల చొప్పున కేటాయించాలని డిమాండ్ చేశారు. గిరిజన సమస్యలను పరిష్కరించుటకై ప్రత్యేక ఎస్టి కమిషన్ ఏర్పాటు చేయాలని, ఇచ్చాన హామీ మేరకు గిరిజన బందును వెంటనే అమలు చేయాలని గిరిజనులకు ప్రత్యేక యూనివర్సిటీని మంజూరు చేసి వెంటనే నిర్మాణం చేపాట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సొంత ఇంటి స్థలాలు ఉన్నవారికి మూడు లక్షల బదులుగా ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్



జిల్లా ప్రెసిడెంట్ జరుపుల వీరస్వామి నాయక్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సుమన్ నాయక్, విద్యార్థి సంఘం జిల్లా కన్వీనర్ అనిల్ నాయక్, కార్యదర్శి వెంకటేష్ నాయక్, ఉపాధ్యాక్షులు అంజి నాయక్, రామకృష్ణ నాయక్ పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన బీజేపి రాష్ట్ర నాయకులు



**పోచమ్మమైదాన్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** వరంగల్ జిల్లా తూర్పు నియోజవకర్గం ఓసిటీలోని బీజేపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు కార్యాలయంలో నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించిన రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రేవూరు ప్రకాశ్‌రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, బీజేపి నాయకులు హుజురాబాద్ ప్రభారి కుసుమ సతీష్, రాష్ట్ర కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతిరెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి బండి సాంబయ్య యాదవ్, సీనియర్ నాయకులు జలగం రంజిత్ రావు, జిల్లా రజక సెల్ సంఘం కన్వీనర్ కొత్తపల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## చాలు సలు దొర సెలవు దొర

**- 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్**

**హసన్‌పర్తి ప్రభాతవార్త డిసెంబర్ 27:** తెలంగాణ రాష్ట్ర బిజెపి శాఖ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేఖ విధానాలకు నిరసనగా హన్మకొండ జిల్లా ఆధ్వర్యంలో కాళోజి విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన రైతు ధర్నా నిరసన ధీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ హసన్‌పర్తి మండలం సిద్దాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద రైతు కుటుంబానికి జరిగిన అన్యాయన్ని ప్రశ్నించారు. లక్ష లోపు ఉన్న



రుణాలను తక్షణమే మాఫి చేయ్యాలని ధరణి వైఫల్యాలతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## హనుమాన్ పరపతి సంఘం ఘనంగా రజతోత్సవము



**సంగెం, డిసెంబర్ 27, ప్రభాతవార్త** సంగెం మండల పరిధిలోని కాపులకనపర్తి గ్రామంలో స్థాపించిన హనుమాన్ పరపతి సంఘం 25 వసంతాలు పూర్తయిన సందర్భంగా సంఘం అధ్యక్షుల ఆధ్వర్యంలో రజతోత్సవ వేడుకలు, అత్యంత ఘనంగా నిర్వహించారు. సంఘంలోని ప్రతి సభ్యునికి ఒక గ్రాము బంగారం ఉచితంగా అందజేస్తు శాల్వలతో, ఘనంగా సత్కరించారు. అనంతరం నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. సంఘ అధ్యక్షులు తోటకూర కృష్ణమూర్తి ఉపాధ్యక్షులు, జీ. అరవింద్, ప్రధానకార్యదర్శి, ఎన్. మోహన్, కోశాధికారీ ఏ. రాంమూర్తి పాలకవర్గ సభ్యులుగా జీ.కుమారస్వామి, ఎస్ రాం ప్రసాద్, టి.సాంబయ్య, సీహెచ్ సదానందం, చీకటి శ్రీనివాస్, పి.శ్యాం సంఘం, ఆర్థిక లావాదేవీల ఘనాంకుడిగా తేరాల రాంమూర్తిని ఎన్నుకోవడం సంఘం ఎన్నికల అదికారి తెలిపారు. నూతన అధ్యక్షులు కృష్ణమూర్తి మాట్లాడుతూ పరపతి సంఘాన్ని బలోపేతం చేస్తూ సంఘంలో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబానికి రూ. 20వేలు ఆర్థిక సహాయం అందజేస్తామని సంఘాన్ని నిష్పక్షపాతంగా నడిపిస్తూ సంఘాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేస్తామని అందుకు పాలకవర్గం సహకరిస్తూ సంఘ శ్రేయస్సు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలోగ్రామ నాయకులు ఎంపీటీసీ వార్డు మెంబర్స్ పాల్గొన్నారు.

## నూతన అధ్యక్షులకు ఘన సన్మానం

**పోచమ్మమైదాన్, ప్రభాతవార్త:** గ్రేటర్ వరంగల్ మహానగరంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రతాప్‌నగర్‌లో స్థానిక 18వ డివిజన్ కార్పోరేటర్ వస్కుల బాబు, ఎస్ఎంసీ చైర్పర్సన్ కె. అనిత, స్థానిక పెద్దలు ఈసంపల్లి ప్రభాకర్, బొక్క భాస్కర్ వీరి ఆధ్వర్యంలో జీటీఏ వరంగల్ జిల్లాకు నూతన అధ్యక్షులుగా తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్ ఏక గ్రీవంగా ఎన్నికైన సందర్భంగా పాఠశాలలో పెద్ద ఎత్తున సన్మాన కార్యనరకమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా లయన్స్ క్లబ్ హన్మకొండ భద్రకాళీ కోశాధికారి కే. భిక్షపతి, పాఠశాల మధ్యాహ్న భోజన నిర్వాహకులు కుమార్, ప్రమీల, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయునీ అరుణ పాల్గొన్నారు. అనంతరం పాఠశాల, ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం పక్షాన నూతన అధ్యక్షులు స్థానిక కార్పోరేటర్‌కు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

వరంగల్ వార్త

## అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం

**- పాల్గొన్న తూర్పు ఎమ్మెల్యే సతీమణి వాణి**



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్:** వరంగల్ తూర్పు నియోజకవర్గం 23వ డివిజన్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, రాష్ట్ర నాయకులు నీలం రాజ్‌కిషోర్ ఆధ్వర్యంలోకొత్తవాడలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి మహాపడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మంగళవారం నిర్వహించినటువంటి శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే సతీమణి వాణి, 28వ డివిజన్ కార్పోరేటర్ గందె కల్పన నవీన్ దంపతులతో కలిసి నీలం రాజ్ కిషోర్ దంపతులు అయ్యప్ప స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించగా అయ్యప్ప నామ స్మరణలతో భక్తి పారవశ్యంలో అయ్యప్ప స్వాముల భజనలు పాటలతో ప్రాంగణం దద్దరిల్లింది. అనంతరం భక్తులకు పలు రకాల పిండి వంటలతో మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం ఇంత వైభవంగా జరగడానికి కృషి చేసి గురుస్వాములకు, ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు మణికంఠ శ్రీనివాస్, కార్పోరేటర్లు దిడ్డి కుమారస్వామి, చింతాకుల అనిల్ కుమార్, కావడి కవిత, రాష్ట్ర నాయకులు చింతాకుల సునీల్ కుమార్, ముఖ్య నాయకులు నంబి మురళి, తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి పెళ్లీడు ఆడపడుచులకు కానుక కళ్యాణ లక్ష్మీ

**- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**సంగెం/ గీసుగొండ, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** పేదింటి పెళ్లీడు ఆడపడుచులకు కళ్యాణలక్ష్మీ కానుకలాంటిదని పర్కాల నియోజకవర్గ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కితాబిచ్చారు. నియోజకవర్గంలోని సంగెం గీసుగొండ మండలాలతోపాటు గ్రేటర్ మున్సిపల్ పరిధిలోని 15,16 డివిజన్ల పరిధిలోని కళ్యాణలక్ష్మీ షాదీముబారక్ లబ్ధిదారులకు 20,2,320 లక్షల చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే చల్లా తమ నివాసంలో పంపిణీ గావించారు. ఈ సందర్భంగా లబ్ధీదారులనుద్దేశించి ధర్మారెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకన్నాక కనీవిని ఎరుగనటువంటి బడుగు బలహీన వర్గాల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ నూతన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేసి నిరుపేదలకు అందించడం గర్వనీయమని ఇది తెలంగాణ చరిత్రలో ఒక మైలు రాయివంటిదని ఉచ్చారణ చేశారు. ఇదే దిశగా తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమ పథకాలన్నీ భారతదేశవ్యాప్తంగా విస్తరపర్చాలనే ధ్యేయంతోనే కేసీఆర్ జాతీయ స్థాయిలో బీఆర్ఎస్ పార్టీని స్థాపించారని తెలిపారు. దీంతో కేంద్రంలో ప్రభుత్వం ఏలుతున్న పార్టీల నాయకులు గుండెల్లో వణుకుపుట్టిందన్నారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మనమంతా అండగా బీఆర్ఎస్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గీసుగొండ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావు, సంగెం మండల జడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి సంగెం మండల రైతు సమితి అధ్యక్షులు, కందకట్ల నరహరీ, గీసుగొండ మండల నాయకులు, వీరగోని రాజ్‌కుమార్, 15, 16 డివిజన్‌కార్పోరేటర్లు స్థానిక గ్రామాల సర్పంచ్‌లు మార్కెట్ కుడా చైర్మన్లు, ఎంపీటీసీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జనగామ వార్త

## క్రీడా ప్రాంగణాలను ఉపయోగంలోకి తేవాలి

### - అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ ఐఏఎస్

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు27 ప్రభాతవార్త :*

క్రీడాప్రాంగణాలను ఉపయోగంలోకి తీసుకరావాలని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ తెలిపారు. మంగళవారం మండలంలోని



పాముసూరు గ్రామంలోని వివిధ అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. గ్రామంలోని పల్లెప్రకృతివనం, కమ్యునిటీ ప్లాంటేషనన, నర్సరీ, క్రీడాప్రాంగణం మొదలగు వాటిని పరిశీలించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనుల్లో విధులు నిర్వహించే ఉద్యోగులు అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. క్రీడాప్రాంగణంలో క్రీడలు ఆడుటకు అనుకూలంగా ఎర్రమట్టి పోసి చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా నర్సరీలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, డీపీవో ఎన్.వసంత, ఇన్‌చార్జి ఎంపీడీవో దాసరి కృష్ణ, ఏపీవో ప్రేమయ్య, సర్పంచ్ కోతి రేణుక, రాములు, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, టీఏలు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు నిత్యావసర సరుకుల పంపిణీ

*జనగామ రూరల్, డిసెంబరు27 ప్రభాతవార్త :*

పిన్నింటి కావ్యశ్రీ–బాపురెడ్డి దంపతుల కుమార్తె సహస్ర రెడ్డి జన్మదిన వేడుకలు జనగామలోని వర్ధన్ అనాథ ఆశ్రమంలో మంగళవారం



జరుపుకున్నారు. ఈసందర్భంగా అనాథ పిల్లలకు నిత్యావసర సరుకులు, పండ్లు అందచేశారు. ఈ కార్యక్రమానికి గ్రామసర్పంచ్ ఖలీల్‌బేగం ఆజాం, బీఆర్ఎస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు దాసరి కరుణాకర్, బీఆర్ఎస్‌పార్టీ కార్యకర్త మహ్మద్ జహంగీర్ తదితరులు పాల్గొని అనాథలకు అండగా ఎల్లపుపడు ఉంటామని తెలిపారు.

## గుండెపోటుతో ఆరవ తరగతి విద్యార్థిని మృతి

*బచ్చన్నపేట, డిసెంబరు27 ప్రభాతవార్త :*

మండలంలోని పోచన్నపేట ప్రాథమిక పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థిని గుండెపోటుతో మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. పోచన్నపేట గ్రామంలో పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్న నిలిగొండ అంజనేయులు–లక్ష్మీ దంపతుల కుమార్తె సౌమ్య స్థానిక పాఠశాలలో ఆరవ తరగతి చదువుతుంది. మంగళవారం ఉదయం 5.30గంలకు గుండెపోటుతో మరణించింది. దీంతో ఈవిషయం తెలుసుకున్న తోటి విద్యార్థులు శోకసంద్రంలో మునిగిపోయారు. తమ గురువులతో కలిసి వచ్చి పుష్పగుచానచలతో సంతాపం ప్రకటించడంతో చిన్నారి మృతిపట్ల స్థానికులు బోరున విలపించారు.

## ఆయిల్‌ఫామ్ లక్ష్యాలు వెంటనే పూర్తిచేయాలి

### -జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఆయిల్‌ఫామ్ సాగులో రాష్ట్రస్థాయిలో జిల్లాను మొదటిస్థానంలో నిలిపేందుకు అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సూచించారు. జిల్లాలో ఆయిల్‌ఫామ్ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్, వ్యవసాయ అధికారులు, ప్లాంటేషన్ కంపెనీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్‌ను జిల్లా వ్యాప్తంగా కేటాయించిన లక్ష్యం 6వేల ఒకవంద ఎకరాలు కాగా, ఇప్పటివరకు 3400ఎకరాలకు డీడీలు సంబంధిత రైతులనుంచి వచ్చాయని వారికి మెటీరియల్ డ్రిప్ తదితర సామాగ్రిని వెంటనే అందించాలని ఆయన ఆదేశించారు. ప్లాంటేషన్, ఇన్స్టాలేషన్ తదితర పనులను పూర్తిచేసి వెంటనే రోజువారి నివేదిక సమర్పించాలని ఆయన అన్నారు. ఆయిల్‌ఫామ్‌లో జిల్లాలు మొదటిస్థానంలో నిలిపేందుకు అందరు సమిష్టిగా పనిచేయాలని అన్నారు. ప్లాంటేషన్ మెటీరియల్ సరఫరాలలో వెనుకబడిన కంపెనీ ప్రతినిధులతో ఆయన స్వయంగా మాట్లాడి వెంటనే లక్ష్యాలు పూర్తి చేసేందుకు సిబ్బందిన అధికంగా నియమించాలని, ఎట్టిపరిస్థితుల్లో పనుల్లో జాప్యం చేయకూడదన్నారు. సమీక్ష సమావేశంలో జిల్లా హార్టికల్చర్ అధికారి కెఆర్.లత, జిల్లా వ్యవసాయాధికారి వినోద్‌కుమార్, హార్టికల్చర్ అధికారులు, బిందు సేద్య పరికరాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఉప్పుగల్లు గ్రామ కార్యదర్శిని సస్పెండ్‌చేసిన అదనపు కలెక్టర్

### - విధుల్లో అలసత్వం వహిస్తే కఠినచర్యలు తప్పవు

### - అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్

*జఫర్‌గడ్, డిసెంబరు27 ప్రభాతవార్త :*

విధుల్లో అలసత్వం వహిస్తే వారిపై కఠినచర్యలు తప్పవని జనగామ అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ హెచ్చరించారు. మంగళవారం జఫర్‌గడ్ మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. ఈసందర్భంగా జఫర్‌గడ్ మండలం ఉప్పుగల్లు గ్రామంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల్లో (నర్సరీ, తెలంగాణ క్రీడా ప్రాంగణాల ఏర్పాటు పూర్తి చేయనందుకు) నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు గాను గ్రామ కార్యదర్శి ప్రశాంత్‌ను సస్పెండ్ చేయాలని ఎంపీడీవో, ఏపీఎం, టీఏలకు షోకాజు నోటీసులు జారీచేయాల్సిందిగా సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనుల్లో విధులు నిర్వహించే ఉద్యోగులు నిబద్దత, చిత్తశుద్ధితో పనిచేయాలని, ఎలాంటి డివియేషన్స్ సహించేది లేదన్నారు. నర్సరీలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు భాగున్నాయన్నారు. తీగారం గ్రామంలో మన ఊరు మనబడి పనులను తనిఖీచేశారు. పనులు కలరింగ్, పవర్ ప్లాంటేషన్ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. రేపు సాయంత్రంలోగా మన ఊరు మనబడి పనుల్లో కలరింగ్, పవర్‌ప్లాంటేషన్ పూర్తిచేయాలని ఆదేశించారు. తెలంగాణ క్రీడాప్రాంగణం పనులు, నర్సరీలు, పల్లెప్రకృతి వనాలు, మెయింటెనెన్స్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో ప్రాజెక్టు డైరెక్టర్ జి.రాంరెడ్డి, డీపీవో వసంత, ఎంపీడీవో శ్రీధర్, స్వామి పాల్గొన్నారు.



## వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

*జఫర్‌గడ్, డిసెంబరు27 ప్రభాతవార్త :*

వెనుకబడిన విద్యార్థులపట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నోడల్ ఆఫీసర్ ఫర్వేజ్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ పాఠశాలలో మండలస్థాయి ఎఫ్ఎల్ఎన్ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నోడల్ ఆఫీసర్ మాట్లాడుతూ మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించడం జరిగిందని, పాఠశాలలను సందర్శించినప్పుడు గణిత, ఇంగ్లీష్‌లో మెరుగుగా ఉన్నారని, తెలుగులో కొంత ప్రగతి తక్కువగా ఉందని తెలిపారు. తెలుగు బోధనపై ఎక్కువగా చొరవ చూపాలని టీఎల్ఎం పాఠ్యాంశానికి అనుబంధంగా ఉండాలని విద్యార్థులకు ప్రత్యక్ష బోధన బోధనోపకరణల ద్వారా అందించాలని అన్నారు. సమావేశంలో తిమ్మంపేట హెచ్ఎం శోభారాణి, జడ్పీహెచ్ఎస్ జఫర్‌గడ్ హెచ్ఎం వై.ప్రతాప్‌రెడ్డి, ఆర్‌పీలు మహేందర్, మధుకర్, సీఆర్‌పీలు స్వామి, సాంబయ్య, సునీత, రమాదేవి పాఠశాలల హెచ్ఎంలు పాల్గొన్నారు.



## చనిపోయిన అభ్యర్థుల కుటుంబంలో ఉద్యోగం కల్పించాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు27 ప్రభాతవార్త :*

పోలీస్ నియామకాల్లో చనిపోయిన అభ్యర్థులకు నివాళి అర్పిస్తూ బహుజన సమాజ్ పార్టీ జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి స్థానిక గాంధీ చౌరస్తా నుంచి శివునిపల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా బీఎస్‌పీ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం చేపట్టిన పోలీసు నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరి అవలంభిస్తుందని విమర్శించారు. లాంగ్‌జంప్ 3.8మీటర్లకు తగ్గించాలని, చనిపోయిన అభ్యర్థుల కుటుంబాలకు 50లక్షల నష్టపరిహారం చెల్లించి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రన్నింగ్, షాట్‌పుట్ క్వాలిఫై అయిన అభ్యర్థులకు మెయిన్స్ పరీక్ష రాసే అవకాశం కల్పించాలన్నారు. రాష్ట్ర హోం మంత్రి, సీఎం వెంటనే స్పందించి అభ్యర్థులకు న్యాయం చేయాలని వెంకటస్వామి కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు బివిఎఫ్ కన్వీనర్ మోకినపల్లి చక్రపాణి, నీరటి దీపక్‌రాజ్, బీవీఎఫ్‌సభ్యులు అభిలాష్, అశోక్, వినయ్, రంజిత్, బన్నీ, చంటి, రాజేష్, సన్నీ, అన్వేష్ పాల్గొన్నారు.



## స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

*బచ్చన్నపేట, డిసెంబరు27 ప్రభాతవార్త :*

1990–91 బ్యాచ్‌కు చెందిన మిత్రులు వారితోటి స్నేహితుడు బడిక శ్రీనివాస్ మృతిచెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసహాయం అందచేశారు. ఈసందర్భంగా తోటిమిత్రుడు మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులకు రూ.23,500లను అందించారు. ఈ కార్యక్రమంలో నీలపవన్ ప్రసాద్, ఆముదాల భూపాల్‌రెడ్డి, సందెల శ్రీధర్, పెద్ద చిట్టిరవీందర్‌రెడ్డి, బొమ్మ నర్సింహులు, కామెడీ లింగారెడ్డి పాల్గొన్నారు.



# కాటారం వార్త

## సేవలాల్ మహరాజ్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి

**-గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ నాయక్**

**-ఛలో ప్రగతి భవన్ ముట్టడి ప్రతుల ఆవిష్కరణ**




**కాటారం, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

సేవలాల్ మహరాజ్ జయంతిని ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని గిరిజన విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అజ్మీరా శ్రీకాంత్ నాయక్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఈనెల 30న ఛలో ప్రగతి భవన్ ముట్టడికి సంబంధించిన బ్యాలెట్‌ను కాటారం మండలకేంద్రంలోని గిరిజన గురుకుల కళశాలలో వారు విడుదల చేశారు. అదేవిధంగా గిరిజన బంధు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తండాలను ప్రత్యేక రెవెన్యూ గ్రామపంచాయతీలుగా గుర్తించి ఒక్కోక్క జీపీకి 5కోట్ల బడ్జెట్ కేటాయించాలన్నారు. గురుకుల పాఠశాలలకు పక్కా భవనాలను ఏర్పాటు చేయాలన్నారు. వర్కింగ్ ఉమెన్ హస్టల్‌లను ఏర్పాటు చేయాలన్నారు. సారాయి(గుడుంబా) పేరుతో లంబాడీ బిడ్డలపై ఉన్న కేసులను వెంటనే ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రాజు నాయక్, రుబ్బి నాయక్, పర్మేష్ రోహిత్ నాయక్, నవీన్, సంతోష్, గోపాల్ వివిధ నాయకులు పాల్గొన్నారు.

## నాయకపోడ్ మహబూబ్‌పల్లి గ్రామ కమిటీ ఏర్పాటు

**-అధ్యక్షునిగా తోట లక్ష్మయ్య నియామకం**



**మహముత్తారం, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం మహబూబ్‌పల్లి గ్రామ కమిటీని మంగళవారం జిల్లా బాధ్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా నియమించారు. అధ్యక్షునిగా తోట లక్ష్మయ్య, సారయ్య, ప్రధాన కార్యదర్శిగా ఆరవెండి సదయ్య, ఉపాధ్యక్షులుగా గుంటి చిన్న చంద్రయ్య, కోశాధికారిగా గుంటి చిన్న శంకర్, ప్రచార కార్యదర్శిగా గుంటి సమ్మయ్య, సహాయ కార్యదర్శిగా బెల్లంకొండ సమ్మయ్య, గైరవ అధ్యక్షునిగా గుంటి కిష్టయ్యలతో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు భూమయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కండెల రాంచంద్రం, డివిజన్ అధ్యక్షుడు గాదె రవీందర్, డివిజన్ కోశాధికారి ఎరినేని దేవరాజు, సర్పంచ్ ఎరినేని మధూకర్ పాల్గొన్నారు.

# కాపురం నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ పునరావాస స్థలాల పంపిణీ

**-పునరావాస స్థలాల్లో సకల మౌళిక వసతుల కల్పనకు కృషి**

**-భూపాలపల్లి ఆర్‌డిఓ కె.శ్రీనివాస్**



**మల్హర్‌రావు, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్లలోని ఓసిపి బ్లాక్61 ఉపరితల బొగ్గు గనిలో కోల్పోయిన కాపురం భూనిర్వాసితులకు 52మందికి ఆర్అండ్ ఆర్ పునరావాస స్థలాల భూహక్కు పత్రాలను భూపాలపల్లి ఆర్‌డిఓ శ్రీనివాస్ మంగళవారం నిర్వాసితులకు పంపిణీ చేశారు. ఒకటి నుండి యాభై రెండు మంది వరకు లాటరీ ద్వారా డ్రా తీసి అలర్ట్‌మెంట్ అయిన నెంబర్‌ల ప్రకారం ఒక్కో కుటుంబానికి చెందిన కుటుంబ యజమానికి సంబంధించిన పీడిఎఫ్ వారికి కేటాయించిన కుటుంబ సభ్యుల్లోని జాబితాలో పేర్లు వచ్చిన అర్హులైన వారి పిల్లలకు 1, 2, 3 సీరియల్ నంబర్‌లతో కుటుంబంలో ఎంత మంది ఉంటే అన్ని ప్లాట్లను నిర్వాసితులకు పంపిణీ చేశారు. కాగా తాడిచర్ల గ్రామంలోని ఎస్సీ కాలనీ నిర్వాసితులతో పాటుగా కాపురం పీడిఎఫ్ జాబితాలో తప్పిన అరులైన వారికి ఆర్అండ్ఆరన పునరావాస స్థలాలు కేటాయిం చాలని పలువురు నిర్వాసితులు డిమాండ్ చేశారు. కేవలం కాపురం నిర్వాసితులకు మాత్రమే ఇచ్చి తమకు రేపు మాపు అంటూ కాలయాపన చేసేందుకు అధికారులు యత్నిస్తున్నారని తాడి చర్ల ఎస్సీ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు కూడా కాపురం నిర్వాసితులతో పాటుగా పునరావాస ప్లాట్లు కేటాయించాలని పట్టుబట్టడంతో రెండు మూడు రోజుల్లో జాబితాను తయారు చేసి అందరికీ ప్లాట్లు కేటాయిస్తామని ఆర్డీఓ శ్రీనివాస్ హామీ ఇవ్వడంతో శాంతించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి చింతలపల్లి మల్హార్ రావు, తహాశీల్దార్ జివాకర్ రెడ్డి, నాయమ్ తాసీల్దార్ నగునూరి శ్రీనివాస్, గిర్దావర్ సరిత, సర్పంచ్ సుంకరి సత్యానారాయణ, భూనిర్వాసితుల కమిటీ అధ్యక్షుడు దండు రమేష్, ఎంపిటీసీ రావుల కల్పన-మొగిలి, కాపురం, తాడిచర్ల భూనిర్వాసితులు పాల్గొన్నారు.

# నిర్వాసితులకు ఎలాంటి అపోహలు వద్దు

**-ఇండ్లు పేర్లు రానివారు దరఖాస్తు చేసుకోవాలి**

**-భూపాలపల్లి ఆర్‌డిఓ కె.శ్రీనివాస్**



**మల్హర్‌రావు, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

తాడిచర్ల-కాపురం ఓసిపికి డేంజర్ జోన్‌లో ఉన్న 500మీటర్ల దూరంలోని భూములు 2,817 ఇండ్లను సేకరించడానికి ఈనెల 14న ప్రిలీమరి నోటిఫికేషన్ జారీ చేశారు. ఈక్రమంలో నోటిఫికేషన్‌పై నిర్వాసితులకు అపోహలు అనుమానాలను మంగళవారం భూపాలపల్లి ఆర్‌డిఓ కె.శ్రీనివాస్, భూసేకరణ అధికారి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వాసితులతో సర్పంచ్ సుంకరి సత్యనారాయణ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ముందుగా నిర్వాసితుల భూములు, ఇండ్ల జాబితాను మూడు గంటలపాటు చదివి వినిపించారు. ఈసందర్భంగా ఆర్‌డిఓ శ్రీనివాస్ మాట్లాడారు. జాబితాలో ఇంటిపేర్లు, నంబర్‌లు, చెట్లు, బావులు తదితర రానివారు అపోహలు చెందవద్దని ఆర్‌డిఓ, తహశీల్దార్ కార్యాలయంలో ఆధారాలతో 60రోజుల్లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. మరో మూడు నెలల్లో డిఅండ్‌డిడి నోటిఫికేషన్‌లో తప్పులు లేకుండా పిడిఎఫ్ జాబితా ప్రకటించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆర్‌డిఓను భూనిర్వాసితుల కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి మల్హార్‌రావు, తహశీల్దార్ జివాకర్ రెడ్డి, గిర్దావర్ సరిత, ఎంపిటీసీ-1 రావుల కల్పన-మొగిలి, ఉప సర్పంచ్ చంద్రయ్య, భూనిర్వాసితుల సంఘం అధ్యక్షుడు దండు రమేష్, నిర్వాసితులు పాల్గొన్నారు.

# రాజేశ్వర్ రావు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**కాటారం, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పుల్లూరి రాజేశ్వర్ రావు అకాల మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొన్నారు. రాజేశ్వర రావు కాటారం సర్పంచ్‌గా, జెడ్పీటీసీగా అలాగే కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో పని చేసి సేవలు చేశారని గుర్తు చేసుకున్నారు. శ్రీ ఆనంద ధర్మ శాస్త్ర అయ్యప్ప దేవస్థానం ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ సాకారాలు చేశారని అన్నారు. ఎందరో రాజకీయ నాయకులకు రాజేశ్వర్ రావు గురువు అని అన్నారు. దశాబ్దాల పాటు గ్రామాల్లో అనేక సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని పేర్కొన్నారు. వారి మృతి ఈప్రాంత ప్రజలకు తీరని లోటని అన్నారు. రాజేశ్వర్ రావు మృతిపట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నట్లు ఆయా పార్టీల నాయకులు, స్థానికులు తెలిపారు. నేడు బుధవారం వారి మృతికి సంతాపంగా కాటారం మండలకేంద్రంలోని ప్రధాని కూడలిలో గల వ్యాపార సముదాయాలు స్వచ్ఛంధంగా బంద్ పాటించి వారి ఆత్మకు శాంతి చూకూర్చాలని కాటారం సర్పంచ్ తోట రాధమ్మ, పంచాయతీ పాలకరవర్గం పిలుపునిచ్చింది.



# 30న విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**మహముత్తారం, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

సావిత్రిబాయి పూలే 192వ జయంతిని పురస్కరించుకొని మండలంలోని మీనాజీపేట, మహముత్తారం హైస్కూల్, కస్తూరిబా బాలికల పాఠశాల, దొబ్బలపాడు మోడల్, ములుగుపల్లి పాఠశాలలో మహిళ హక్కుల సాధన కోసం సావిత్రిబాయి పూలే పోషించిన పాత్ర అనే అంశంపై వాస్య రచన పోటీలను ఈనెల 30న నిర వహిస్తున్నట్లు బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు రమాదేవి తెలిపారు.



# ప్రవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం

భూపాలపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త




సింగరేణి యాజమాన్యం భూపాలపల్లి ఏరియా కార్మికులకు గృహ వసతి కల్పించటంలో పూర్తిగా విఫలమయిందని ఐఎన్‌టియుసి బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య ఆరోపించారు. బ్రాంచీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలో 2001లో నిర్మించిన క్వార్టర్స్‌ను రిపేరు చేయకపోవటంతో కార్మిక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని, నీటి సమస్య తలెత్తుతున్నందున క్వార్టర్స్ పైన సింథటిక్ టాంక్‌లను అమర్చాలని ఐఎన్‌టియుసి ప్రతిపాదనలు చేసినప్పటికి యాజమాన్యం పట్టించుకోవటం లేదన్నారు. గత ఐదేళ్ల క్రితం చేపట్టిన క్వార్టర్స్ నిర్మాణం ఇంకా పూర్తవనందున అద్దె ఇండ్లలో జీవిస్తున్నారని, దీంతో ఆర్ధికంగా నష్టపోతున్నారని అన్నారు. కార్మికుల కోసం నిర్మించిన క్వార్టర్స్‌ను డబుల్ బెడ్ రూంల కోసం కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నందున అట్టి ప్రయత్నంను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం 8 ఇంక్లయిన్ కాలనీ వద్ద క్వార్టర్స్ నిర్మాణంలో ఉన్నందున పూర్తయిన క్వార్టర్స్‌ను కార్మికులకు కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ నాయకులు అండెం రఘుపతిరెడ్డి, నాయకులు అశోక్, బి మధుకర్‌రెడ్డి, సిరంగి రాజయ్య, బానోతు రాములు, కుడుదుల శంకర్, సంది జనార్దన్, బండి శ్రీనివాస్, భాస్కర్, సురేందర్‌రెడ్డి, భద్రయ్య పాల్గొన్నారు.

## వేతన ఒప్పంద అమలు కోసం పోరాటాలకు సిద్ధం కావాలి

భూపాలపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త

దేశంలోని బొగ్గు గని కార్మికుల వేతన ఒప్పందం విషయంలో కోలిండియా యాజమాన్యం మొండి వైఖరి అవలంబిస్తున్నందున పోరాట ఆందోళన కార్యక్రమాలకు సిద్ధం కావాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియు) భూపాలపల్లి బ్రాంచీ అధ్యక్ష, కార్యదర్శులు వంగాల రామస్వామి, కంపేటి రాజయ్య కోరారు. పట్టణంలో శ్రామిక భవనంలో విలేకరులతో వారు మాట్లాడుతూ కోలిండియా యాజమాన్యం, జాతీయ కార్మిక సంఘాల మధ్య వేతన సవరణ విషయంలో పలుమార్లు సమావేశాలు జరిగినా ఎలాంటి పురోగతి లేకుండా పోయిందని ఆరోపించారు. పలుమార్లు సమావేశాలు నిరహించి సమస్యకు పరిష్కారం చూపకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, యూనియన్లు 30 శాతం నుండి 28 శాతంకు వేతన సవరణ విషయంలో తగ్గినా యాజమాన్యం నుండి ఎలాంటి ప్రతిపాదనలు రాకపోవటంతో యూనియన్‌లు బహిష్కరించటం జరిగిందన్నారు. కోలిండియా యాజమాన్యం వైఖరిని నిరసిస్తూ సింగరేణి వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, జనవరి 7న సదస్సు నిర్వహించి సమ్మె తేదిని ప్రకటించటం జరుగుతుందని వెల్లడించారు.

## 13వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షుడుగా శ్రీనివాస్

భూపాలపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణ బిఆర్ఎస్ 13వ వార్డు అధ్యక్షులుగా గండి శ్రీనివాస్‌ను నియమించినట్లు పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు కటకం జనార్దన్ తెలిపారు. తన నియామకంకు సహకరించిన నాయకులకు గండి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## సింగరేణి ప్రయివేటు కన్వినెన్స్ డ్రైవర్లకు వేతన పెంపు సర్క్యులర్ అమలు చేయాలి



మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 27:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పని చేస్తున్న ప్రయివేటు కన్వినెన్స్ వాహన డ్రైవర్లకు వేతనాలు పెంపు, ఏరియర్స్ చెల్లింపుకు సంబంధించి ఇటీవల సింగరేణి యాజమాన్యం జారీ చేసిన తాజా సర్క్యులర్ అమలు చేయాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మంగళవారం ఏరియా ఇంచార్జి ఎస్వోటూ జీఎం రజాక్ పాషాను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్డీ నాసర్‌పాషా, ఆంగోతు మంగిలాల్, పెనుగొండ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచాలి



భూపాలపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు కొరిమి సుగుణ డిమాండ్ చేశారు. మంగళవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన అనంతరం మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా పని చేస్తున్న కార్మికుల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించటం లేదని ఆరోపించారు. కేవలం గౌరవ వేతనం రూ. 1000 చెల్లిస్తుండగా 2022 మార్చిలో 3 వేలు చెల్లిస్తామని ప్రకటించి నేటి వరకు అమలు చేయటం లేదని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేముల శ్రీకాంత్, మేరుగు రమేష్, వంట కార్మికులు పాల్గొన్నారు.

## ఈ నెల 29న బీఆర్ఎస్ సోషల్ మీడియా విస్తృత స్థాయి సమావేశం

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 27:

ఈ నెల 29న పినపాక నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా విస్తృత స్థాయి సమావేశం మణుగూరు మండలంలోని వాసవి నగర్ గిరిజన భవన్ నందు నిర్వహించనున్నట్లు నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు యాంపాటి సందీప్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29న ఉదయం 10 గంటలకు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందని, పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలాల సోషల్ మీడియా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమైన సోషల్ మీడియా వారియర్స్ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

అశ్వాపురం,డిసెంబర్26,ప్రభాతవార్త.

ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 20వేల రూపాయల చెక్కును సోమవారం అశ్వాపురంకు చెందిన గోగినపల్లి సైదులుకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ చేతులమీదుగా అందజేశారు. వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు సూదిరెడ్డి గోపిరెడ్డి, యువజన విభాగం మండల ప్రచార కార్యదర్శి జూపెల్లి కిరణ్,గొల్లగూడెం బీఆర్ఎస్ పార్టీ శాఖా అధ్యక్షుడు పసుల శివకృష్ణ యాదవ్,సోషల్ మీడియా ప్రచార కార్యదర్శి గజ్జి లోహిత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**జయశంకర్ వార్త**

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**-బీజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి**

**-తక్షణమే ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని డిమాండ్**



భూపాలపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర సీఎం కేసీఆర్ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని బీజేపి తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కన్నం యుగేందర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమంను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో రైతులకు ఏక కాలంలో రుణ మాఫీ చేస్తామని ప్రకటన చేసి నేటి వరకు అమలు చేయలేదని ఆరోపించారు. వడ్ల కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పిస్తున్నప్పటికి నిబంధనలకు విరుద్దంగా రైతుల వద్ద వసూలు చేయటం జరుగుతుందని ఆరోపించారు. ధరణి పోర్టల్ వలన రాష్ట్రంలోని రైతులు నష్టపోతున్నారని తక్షణమే ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణపతి, రాంరెడ్డి, దొంగల రాజేందర్, రామక్రిష్ణ, కంజాల రాజయ్య, బిజెపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎంపిటీసీ సభ్యురాలు ఉడుముల విజయ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భూసంస్కరణ చట్టాన్ని అమలు చేయాలి



భూపాలపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త

భారత రాజ్యాంగంను అనుసరించి భూసంస్కరణలు అమలు చేయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షురాలు ధరావత్ శాంతి డిమాండ్ చేశారు. పట్టణంలో మంగళవారం నిరసన దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూపాలపల్లి పట్టణంలో అద్దె ఇంట్లో నివసిస్తూ అద్దె కట్టలేక పలు అవస్థలు పడుతున్న వారికి ప్రతి కుటుంబానికి రెండు గుంటల నివేశన స్థలంను కేటాయించాలని కోరారు. పట్టణంలో ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని, ఆక్రమణదారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకురాల్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వంపై సర్పంచులు ఆకలి పోరాటం

**- గ్రామ పంచాయితీ నిధులను దారి మళ్లిస్తున్న ప్రభుత్వం**

**- చేసిన పనులకు బిల్లులు ఇవ్వకుంటే ప్రతిఘటన తప్పదు**

**- మహబూబాబాద్ జిల్లా సర్పంచుల హెచ్చరికలు**

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 27, (ప్రభాతవార్త):*

ప్రజలు గత ఎన్నికల్లో ఎంతో నమ్మకంతో గ్రామాలలో ప్రజాప్రతినిదులుగా మమ్ములను గెలిపిస్తే ప్రభుత్వం ద్వారా అమలయ్యే సంక్షేమ పథకాల ద్వారా పనులను చేపట్టి సుమారు సంవత్సరం కావస్తున్నా చేసిన పనులకు బిల్లులు మంజూరు కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నామని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పంచాయితీ అధికారి కార్యాలయం ముందు జిల్లాలోని 18 మండలాల పరిధిలో సర్పంచులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచులు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నెల్లికుదురు సర్పంచ్ యాదగిరి రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో సుమారు 90 శాతం మంది బిఆర్ఎస్ పార్టీ సర్పంచులము ఉన్నామని, అప్పులు తెచ్చి మరీ గ్రామాలలో పనులను చేపడితే ఇప్పటికీ బిల్లులు రాకపోవడంతో తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక అవస్థలు పడుతున్నామన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గ్రామ పంచాయితీలకు మంజూరయ్యే నిధులను అధికారులు దారి మళ్లిస్తున్నారని, సర్పంచులకు సమాచారం ఇవ్వకుండా గ్రామ పంచాయితీ తీర్మాణం లేకుండానే నిధులను పక్కదారి మళ్లించడమేమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గ్రామాలలో ఏ పనులు చేపట్టాలన్నా అధికారులు మాపై ఒత్తిడి తీసుకొచ్చి నిధులు మంజూరు చేయకున్నప్పటికీ పనులను పూర్తి చేపిస్తున్నారని ఆవిధంగా బిల్లులు మంజూరు చేయడంలో నిర్లక్ష్యం ఎందుకు చూపిస్తున్నారని ప్రశ్నించారు. చేసిన పనులకు బిల్లులు మంజూరు చేయకుంటే ప్రభుత్వంపై వ్యతిరేకత వస్తుందని, అందుకు అధికారులు వెంటనే బిల్లులను మంజూరు చేయాలని లేనియెడల దశల వారీగా పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఆయా గ్రామ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ కంచుకోటను కాపాడుకుందాం

**- నియోజకవర్గ బాధ్యులు మాలోత్ నెహ్రూ నాయక్**

*కురవి, డిసెంబర్ 27, (ప్రభాతవార్త):*

డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని కాపాడుకోవాలని నియోజకవర్గ బాధ్యులు మాలోత్ నెహ్రూ నాయక్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం సీరోలు మండలం హట్యా తండ గ్రామ పంచాయితీలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద పిల్లల చదువులకు, నూతన దేవాలయ నిర్మాణాలకు, క్రీడా నాట్య రంగంలో కళాకారులకు, నాలాల నిర్మాణాలకు, కార్యకర్తలకు, నాయకులకు, అదేవిధంగా నియోజక వర్గంలో ప్రతి చనిపోయిన కుటుంబానికి అందించాలని సహాయ సహకారాలు అందించాలన్నారు. అనంతరం డోర్నకల్ నియోజక వర్గం కాంగ్రెస్ కంచుకోట అని కార్యకర్తలే నాకు బలం, బలగం అని ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలన్నారు. అదేవిధంగా 2023 సం॥లో రాబోయే ఎలక్షన్‌లో గెలుపు దిశగా పోరాడాలని పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు భరత్‌చందర్ రెడ్డి డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురవి మండల నాయకులు ఎడ్ల వెంకన్న, శ్యామల శ్రీనివాస్, మాలోత్ హరిలాల్, గుగులోతు లాలూ నాయక్, చిన్నగూడూరు మండల నాయకులు బిక్కులాల్ నాయక్, డోర్నకల్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు చిర్రా సురేష్, మండలాధ్యక్షులు జగదీష్, బానోత్ రాందాస్, గుగులోతు నరేష్, అభినాష్, రాజు, కోటి, కృష్ణ, సోషల్ మీడియా ఇంచార్జులు గుగులోతు నవీన్, అజ్మీరా, తరుణ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## రైతు కూలీల శ్రమను దోచుకుంటున్న పాలకులు

**- ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య**

*మహబూబాబాద్ అగ్రికల్చర్, డిసెంబర్ 27, (ప్రభాతవార్త):*

దేశంలోనే ప్రజానీకానికి అన్నం పెడుతున్న రైతు వ్యవసాయ కూలీల శ్రమను కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాలు దోచుకుంటున్నాయని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గౌడ భవనంలో అఖిల భారత రైతు కూలీ సంఘం సమావేశాన్ని పున్నం ప్రభాకర్, ములుగ్కూరి జగ్గన్న, ముంజంపల్లి వీరన్నల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామినాథన్ కమీషన్ నివేదిక ప్రకారం రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వటం లేదని, రైతు పంటకే ఖర్చు పెట్టుబడి రాక అప్పుల పాలవుతున్నారన్నారు. కౌలు రైతులను గుర్తించి వారికి సంక్షేమ పథకాలను వర్తింపచేయాలని కోరారు. వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం కోసం 70 సం॥లుగా పోరాడుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. కనీస వేతనం 600 ఉండే విధంగా చట్టం చేయాలని,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని అందుకు రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం వత్తాసు పలుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాయం చిన్న చంద్రన్న, బిల్లకంటి సూర్యం, పైండ్ల యాకయ్య, భూక్యా సంతోష్, కట్టయ్య, భిక్షం, లింగాచారి, యాకయ్య, భాస్కర్ రెడ్డి, రాములు, తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల పనులలో నాణ్యత లేకపోతే చర్యలు తీసుకుంటాం

**- జిల్లా కలెక్టర్ కె. శశాంక**

*మహబూబాబాద్, డిసెంబర్ 27, (ప్రభాతవార్త):*

మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాల పనులలో నాణ్యత లేకపోతే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె. శశాంక స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో ప్రగతి సమావేశం మందిరంలో మన ఊరు మన బడి పాఠశాల అభివృద్ధి పనుల గురించి సంబంధిత అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మన బడి పాఠశాల అభివృద్ధి పనులకు నిధులను ప్రభుత్వం మంజూరు చేయటం జరిగిందని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద మరికొన్ని నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మండలానికి రెండు పాఠశాలలకు చొప్పున 16 మండలాలకు 32 పాఠశాలలను ప్రత్యేకంగా మోడల్ స్కూల్సులను ఎంపిక చేసి అభివృద్ధి పరుస్తున్నట్లు తెలియచేశారు. ఈ పనులను ఈ నెల 31 వరకు వందశాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పాఠశాలలో ర్యాంపు తప్పనిసరిగా ఏర్పాటుచేసి క్రీడాప్రాంగణం కనిపించాలని, పనులను చేపట్టడంలో ఇన్నోవేటివ్‌గా ఆలోచించాలని, పాఠశాలలో క్రమపద్ధతిలో పూలమొక్కలను నాటి అందంగా కనిపించే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, జెడ్పీ సీఈవో రమాదేవి, జిల్లా విద్యాధికారి ఎండి అబ్దుల్ హై, మండలాభివృద్ధి అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల ప్రత్యేకాధికారులు, పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## పేదింటి ఆడబిడ్డకు పెద్దన్న కేసీఆర్

**- డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్**

*మరిపెడ, డిసెంబర్ 27, (ప్రభాతవార్త):*

ఆడపిల్లలను కన్న తల్లిదండ్రులకు పెద్దన్నగా సిఎం కేసీఆర్ మహిళలకు



అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలోని భార్గవ ఫంక్షన్ హాలులో తహశీల్దారు పిల్లి రాంప్రసాద్ ఆధ్వర్యంలో డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ, డోర్నకల్, కురవి, సీరోలు, దంతాలపల్లి, నర్సింహులపేట, చిన్నగూడూరు మండలాల నుండి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ 285 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రాన్ని పరిపాలించిన నేతలు తెలంగాణ రాష్ట్రంపై మారుతల్లి ప్రేమ చూపారన్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు అనేక వినూత్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు, ఎంపీపీలు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, ప్రజా ప్రతినిధులు, తహశీల్దార్లు,పాల్గొన్నారు.

## డోర్నకల్ ఎమ్మెల్యేను కలిసిన జిల్లా కలెక్టర్ కె. శశాంక

*మరిపెడ, డిసెంబర్ 27, (ప్రభాతవార్త):*



ఇటీవల హైద్రాబాద్‌లో మోకాలి మార్పిడి శస్త్రచికిత్స చేయించుకొని తన స్వగ్రామమైన చిన్నగూడూరు మండలం, ఉగ్గంపల్లి గ్రామానికి విచ్చేసిన డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్‌ను జిల్లా కలెక్టర్ కె. శశాంక మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ పూలబొకే అందించారు.

## ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ

**- అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్**

*కురవి, డిసెంబర్ 27, (ప్రభాతవార్త):*

మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యార్థులకు క్రమశిక్షణ, సమయస్ఫూర్తి, మంచి నడవడిక నేర్పుతూ మెరుగైన విద్యను అందించి వారు ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

నెల్లికుదురు, డిసెంబర్ 27, ప్రభాతవార్త

పాఠశాలల్లో మన ఊరు మన బడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిడిఓ శేషాద్రీ సంబందిత కాంట్రాక్టర్లను అదేశించారు. మంగళవారం మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి ప్రాథమికోన్నత పాఠశాలతోపాటు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో నిర్వహిస్తున్న మన ఊరు మన బడి అభివృద్ధి పనుల పురోభివృద్ధిని ఎంపిడిఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మండల వ్యాప్తంగా 22 పాఠశాలల్లో మొదటి విడత మన ఊరు మన బడి కార్యక్రమంలో ఎంపికైయ్యాయని, మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, ధర్మతండా ప్రాథమికోన్నత పాఠశాల మన ఊరు మన బడి ఆదర్శ పాఠశాలలుగా ఎంపికైనందున వాటిలో అభివృద్ధి పనులు అతివేగంగా కొనసాగుతున్నాయన్నారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఈ పాఠశాలల్లో మన ఊరు మన బడి పనులు జనవరి 23 మొదటివారం వరకు 100శాతం పూర్తి చేసి,ప్రారంభ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయా పాఠశాలల ఎచ్ఎంలు రాంమోహన్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, ఎంఐఎస్ మండల కోఆర్డీనేటర్ మస్కపురి సుధాకర్, ఉపాద్యాయులు తదితరుతు పాల్గొన్నారు.



## రేవంత్ పాదయాత్రలో అవకాశం కల్పించండి

నెల్లికుదురు, డిసెంబర్ 27, ప్రభాతవార్త

తెలంగాణ పిసిసి అధ్యక్షులు అనుముల రేవంత్‌రెడ్డి జనవరి 26నుండి చేపట్టబోతున్న పాదయాత్రలో పాల్గొనడానికి తమకు అవకాశం కల్పించాలని పిపిసి వర్కింగ్ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్‌కు వినతి పత్రం అందచేసినట్లు మండలంలోని నైనాల ఎంపిటీసి, రాష్ట్ర ఎంపిటీసి సంఘం ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్ తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.....తెలంగాణ రాష్ట్రంలో పాలక పార్టీల పాలనతో విసిగిపోయిన ప్రజలు ప్రత్యమ్నయ పార్టీలకోసం ఎదురుచూస్తున్నారని, ఈ క్రమంలో తెలంగాణ ప్రజలకు కాంగ్రేస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పిస్తూ, కాంగ్రేస్ పార్టీని భలోపేతం చేయడానికి ప్రజల్లోకి ప్రత్యక్షంగా పాదయాత్రతో రేవంత్‌రెడ్డి పోవడం పార్టీకి శుభపరిణామం అన్నారు. రేవంత్‌రెడ్డి పాదయాత్రతో కాంగ్రేస్‌పార్టీకి పునర్వైభవం రానుందన్నారు. పార్టీ భలోపేతం కోసం చేస్తున్న పాదయాత్రలో తనవంతు కర్తవ్యం నిర్వర్తించడానికి తమకు అనుమతి ఇవ్వాలని కోరిన నేపద్యంలో సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు



## మండల కేంద్రంలో పశువైద్యశాల నిర్మించాలి

నర్సింహులపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త

మండల కేంద్రంలో పశువైద్యశాలను నిర్మించాలని కెవిపిఎస్ పోరాట సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కురుంది సురేష్, మందుల యాకుబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో శిథిలావస్థలో ఉన్న పశువైద్యశాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ....మండల కేంద్రంలో ఎన్నో సంవత్సరాల క్రింద నిర్మించినటువంటి పశువైద్యశాల ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకోవడంతో నిరుపయోగంగా ఉందన్నారు. పశువైద్యశాలలో పశువులకు ఆదునిక వైద్యం అందించాలంటే సరైన పరికరాలు లేక ఇబ్బందిగా ఉంటుందన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి నూతన భవనంతోపాటు అన్ని రకాల వైద్యపరికరాలు అందుబాటులో ఉంచి రైతుల పశుసంపదకు ఏలాంటి ఇబ్బందులు గురికాకుండా చూడాలన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

నర్సింహులపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని స్థానిక ఉప సర్పంచ్ కర్ల నాగన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ....విద్యార్థులకు సన్నబియ్యంతోపాటు పౌష్టిక ఆహారంలో బాగంగా గుడ్లను అందిస్తుందన్నారు. ప్రభుత్వం అందించే ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం, అనుభవజ్ఞులైన అద్యాపకులతో నాణ్యతతో కూడిన విలువలతో కైడిన విద్యను అందిస్తున్నందున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకుని, ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల నమోదు పెంచడానికి కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమికోన్నత పాఠశాల ఎచ్ఎం బిక్షం, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రసాద్, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.



## మృతిచెందిన గిరిజన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

గార్ల, డిసెంబర్27 ప్రభాతవార్త:

లక్షల పెట్టుబడి పెట్టి పండించిన పంట సరిగా చేతికందకపోవడంతో చేసిన అప్పులు తీరవని మనస్థాపానికి గురై పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న మండల పరిధి నగరం గ్రామానికి చెందిన సిద్దబోయిన సత్యనారాయణ కుటుంబానికి ఆర్థికంగా సహయం అందించి ఆదుకోవాలని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రేస్‌పార్టి మహిళా నాయకురాలు గుండెబోయిన నాగమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి, కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపి ఆదైర్యపడవద్దని మనోధైర్యం అందించారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు 4లక్షలు అప్పుగా తెచ్చి పెట్టుబడిపెట్టి మిర్చి, మొక్కజొన్న పండించగా సరియైన పంటదిగుబడి రాక నష్టం వాటిల్లిందని, తెచ్చిన అప్పులు తీర్చలేనని మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడని సూచించారు. తెరాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పంటభీమా రద్దుచేడమే కాక బ్యాంకు రుణాలు ఇవ్వకపోవడంతో అధికవడ్డికి తెచ్చి వడ్డీలు కడుతు అప్పుతీర్చలేక ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కోంటు ఆత్మహత్యలు చేసుకొనే దుస్థితి దాపురిస్తుందని ఆవేధన వ్యక్తం చేశారు. స్థానిక శాసనసభ్యురాలు చొరవచూపి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందేటట్లు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సిద్దబోయిన సీతరాములు, సిద్దబోయిన బాబురావు, సిద్దబోయిన ఎర్రయ్య, మంకిడి బుచ్చిరాములు, తదితరులున్నారు.

# తొర్రూరు వార్త

## ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి

గార్ల, డిసెంబర్27 ప్రభాతవార్త:

ఈనెల29న ఖమ్మం పట్టణంలో ఈనెల29న నిర్వహించ తలపెట్టిన వ్యవసాయ కార్మికసంఘం బహిరంగసభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, వ్య.కా.స జిల్లా నాయకులు మండా




రాజన్న,లు కోరారు. మంగళవారం స్థానిక మంగపతిరావు భవన్‌లో అలవాల సత్యవతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ రంగాన్ని రక్షించడానికి, వ్యవసాయ కార్మికులకు రోజువారి వేతనం చెల్లించే విధంగా ప్రభుత్వాలపై పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ వ్య.కా.స మహాసభలకు కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, ఖమ్మం మాజి పార్లమెంటు సభ్యులు తమ్మినేని వీరభద్రం, వ్యకాస జాతీయ కార్యదర్శి బి.వెంకట్ హాజరుకానున్నారని తెలిపారు. అధికసంఖ్యలో పాల్గొని మహసభను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, వ్యకాస, సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు గిరిప్రసాద్, వెంకటేశ్వర్లు, గోవిందు, చింత ఎల్లయ్య, నాగమణి, సత్యం, బాగం లోకేశ్వరావు, మౌలానా, అలవాల రామకృష్ణ, కొండయ్య, కె.రామకృష్ణ, వి.కొండయ్య, రేకంశ్రీను, మల్లయ్య, తదితరులున్నారు.

## రాష్ట్రపతి చేతులమీదుగా నేడు ఏకలవ్యమోడల్ స్కూల్ ప్రారంబోత్సం

బయ్యారం డిసెంబరు 27 ప్రభాతవార్త:

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ చేతుల మీదుగా ఈనెల 28న (బుదవారం) మండలంలోని నామాలపాడు లో నిర్మించిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నూతన భవన సముదాయంను ప్రారంబిస్తారు .ఉదయం 10గంటల 30నిమిషాలకు భద్రాచలం నుండి మండలంలోని నామాలపాడులోని ఏకలవ్య రెసిడెన్షియల్ స్కూల్క్ ప్రారంబోత్సవాన్ని పర్చువల్ (అన్‌లైన్‌ద్వారా) ప్రారంబిస్తారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎమ్మెల్యేలు జిల్లాకలెక్టర్ తదితర అదికారులు ప్రజాప్రతినిదులుపాల్గోంటారు.





## ఇంటి బంధు పథకం పెట్టండి

**కేసముద్రం, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

రాష్ట్రవా ్యప్తంగా ఇళ్లు లేని పేదల కోసం ఇంటి బంధు పథకం ప్రవేశ పెట్టాలని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు ఆవరణలో




మంగళవారం నిర్వహించిన పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో లక్షలాది మంది నిరుపేదలు స్వంత ఇల్లు లేని దయనీయ పరిస్థితిలో ఉన్నారని, వారిని గుర్తించి ప్రభుత్వ ఇళ్లు మంజూరు చేయాలని అన్నారు. ఎన్నికల వాగ్దానాలను పూర్తి స్థాయిలో అమలు పరచడంలో రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం విఫలమైందని విమరి ్శంచారు. మిగులు బడ్జెట్‌తో ఏర ్పడిన తెలంగాణాను అప్పుల రాష్ట్రంగా మార్చారని, తెచ్చిన అప్పులను ఉత్పత్తి రంగాలపై పెట్టకుండా రాజకీయ ప్రయోజనాలకు వెచ్చించారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకోవడం తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ధారాదత్తం చేస్తున్నారన్నారు. పేద విద్యార్థులు విద్యనభ్యసిస్తున్న గురుకులాలు, హాస్టళ్లకు స్వంత భవనాలు లేక ఇబ్బందులు పడుతుండగా ప్రభుత్వ భూముల్లో వాటి కొరకు పక్కా భవనాలు నిర్మించలేని పరిస్థితి ఉందన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు కంచ వెంకన్న, నూకల ఉపేందర్, బందెల వీరస్వామి ఎస్‌కె సలీం, ఎల్లయ్య, బుచ్చిరామయ్య పాల్గొన్నారు.

## దివ్యాంగ పిల్లలకు వాటర్ ఫిల్టర్ల పంపిణి

**గూడూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

మండలంలోని దివ్యాంగ పిల్లల కుటుంబాలకు లోడి సంస్థ ఆధ్వర్యంలో వాటర్ ఫిల్టర్లు పంపిణీ చేసారు. ఈమేరకు గూడూరులోని బాలుర ఉన్నత



పాఠశాల ప్రాంగణంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కుసుమ సురేష్ తమ సిబ్బందితో కలిసి వీటిని పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉంటున్న దివ్యాంగ పిల్లలకు శుద్ధి చేసిన మంచినీరు అందించేందుకు వాటర్ ఫిల్టర్లు ఉపయోగపడతాయన్నారు. కేరళ రాష్ట్రానికి చెందిన సేవ్ ఎ ఫ్యామిలీ వారి సహకారంతో మండలానికి చెందిన 100 మంది దివ్యాంగ పిల్లల కుటుంబాలకు వాటర్ ఫిల్టర్లు పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.పిచ్చిరెడ్డి, కె.యశోద పాల్గొన్నారు.

## ఏజెన్సీలో వాహనాల తనిఖి

**గంగారం, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

ఏజెన్సీలోని గంగారం మండలం కాటినాగారం గ్రామంలో ఎస్ఐ ఉపేందర్ ఆధ్వర్యంలో మంగళవారం వాహనాల తనిఖీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాటినాగారం ప్రధాన మార్గంలో వెళుతున్న వాహనాలను పోలీసులు సోదా చేసారు. సరైన నంబర్‌ప్లేట్లు లేని వాహనాలను, సంబంధిత పేపర్లు, లైసెన్సులు లేకుండా నడుపుతున్న వాహనాలను గుర్తించి యజమానులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. మరోమారు ఇదే విధంగా పట్టుబడితే వాహనాలు సీజ్ చేస్తామని తెలిపారు.



## హైవే నిర్మాణ పనులు పూర్తి చేయాలి

**గూడూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

జిల్లాలోని కంబాలపల్లి నుండి గూడూరు మీదుగా బుధరావుపేట వరకు చేపట్టిన నేషనల్ హైవే నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయించి ప్రజలు



ఎదుర్కొంటున్న అసౌకర్యాలను తొలిగించాలని సిపిఐ మండల కన్వీనర్ మాలోతు రవీందర్ డిమాండ్ చేసారు. ఈమేరకు పార్టీ ఆధ్వర్యంలో మంగళ వారం జిల్లా పరిపాలనాధికారికి వినతిపత్రం అందజేసారు. రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి స్పీడ్ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని, హైవే వెంట ఉన్న గ్రామాల వద్ద బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా గూడూరు మండలకేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో సర్కిల్ నిర్మించి సిగ్నల్ పాయింట్ ఏర్పాటు చేయాలని కోరారు. హైవే నిర్మాణ పనుల్లో చాలా కాలంగా చోటు చేసుకుంటున్న జాప్యం కారణంగా రోడ్డు అనుకూలంగా లేక తరచుగా వాహన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. హైవేపై ప్రమాదాల నివారణకు అవసరమైన స్పీడ్ సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో పార్టీ నాయకులు భరత్, చిరంజీవి, శ్రీను, యాక్య ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

**గూడూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

గూడూరు గ్రామపంచాయతి పరిధిలోని వడ్డెరిగూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన శివరాత్రి ఇద్దయ్య కుటుంబ సభ్యులను సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ పరామర్శించారు. ఈమేరకు మంగళవారం కుటుంబ సభ్యులను కలిసిన సర్పంచ్ వారికి 50 కేజీల బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు యాకయ్య, శ్రీపాల్‌రెడ్డి, యాదగిరి, శ్రీనివాస్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతానికి గుర్రై తీవ్రగాయాలు

**కేసముద్రం, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

విద్యుద్ఘాతానికి గురై ఓ వ్యక్తి తీవ్రగాయాల పాలైన సంఘటన మండలంలోని కోరుకొండపల్లి శివారు వేముతండాలో మంగళవారం రాత్రి జరిగింది. తండాకు చెందిన బానోతు వెంకన్న తన ఇంటిలో విద్యుత్ వైరు పని చేస్తున్న క్రమంలో విద్యుద్ఘాతానికి గురై తీ వ్రంగా గాయపడినట్లు తండావాసులు తెలిపారు. వెంటనే అతడిని 108లో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. కాగా వెంకన్న పరిస్థితి విశమంగా ఉన్నట్లు తెలిసింది.

## సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

**మహబూబాబాద్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:**

సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15న ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని గత సంవత్సరం సేవాలాల్ జయంతి నిధులను విడుదల చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్‌కు సంఘం ఆధ్వర్యంలో నాయకులు వినతిపత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి జిల్లాకు సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని పది లక్షల నిధులను కేటాయించాలని, గిరిజనుల సమస్యలను పరిష్కరించి ఎస్టీ కమీషన్‌ను ఏర్పాటుచేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్‌రూం మంజూరు చేసి గిరిజనులకు 5 లక్షల రూపాయలు కేటాయించాలని, గిరిజన బంధును అమలు చేయాలని, గిరిజన యూనివర్సిటీని మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుగులోతు నందూలాల్ నాయక్, పట్టణాధ్యక్షులు బోడ దిలీప్, భూక్యా పండరి, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.






## ఖమ్మంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలి

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:**

రెక్కల ఆస్తిగా చెమట కష్టమే పెట్టుబడిగా గొడ్డు చాకిరీ చేసి మొత్తం సమాజానికి తిండి పెడుతున్న శ్రామిక వర్గమే వ్యవసాయ కూలీలని



వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కుర్ర మహేష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని 15వ వార్డు ప్రాంతంలో ఈ నెల 29న ఖమ్మం నగరంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరాయి విజయన్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావుల రాజు, బానోత్ బాబు, బానోత్ విజయ్, భూక్యా రవి, మోతీలాల్, ఐలయ్య, బానోత్ బలరాం, ఆంగోతు రమేష్, వెంకన్న, అశోక్, రాపర్తి శ్రీను, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు అధికారులతో రాష్ట్ర డిజిపి సమీక్ష

### - జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్

**మహబూబాబాద్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:**

గత నవంబర్ నెలలో మొత్తం జరిగిన నేర పరిశోధనలపై రాష్ట్ర డిజిపి మహేందర్ రెడ్డి జిల్లా పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్సు



నిర్వహించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ , ఇతర పోలీస్ అధికారులు ఈ కాన్ఫరెన్సులో పాల్గొని వివిధ నేరాలకు సంబంధించిన అంశాలను డిజిపికి వివరించారు. ఈ కాన్ఫరెన్సులో ఎస్పీతో పాటు ఎస్‌బిసిఐ ఫణీందర్, డిపివో అధికారులు డిసిఆర్బీ ఎస్సై ప్రవీణ్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్‌యుటీఎఫ్ జిల్లా కమిటీలో పలువురు ఎంపిక

**పాలకుర్తి, డిసెంబరు27 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేసన్ జనగామ జిల్లా కమిటీలో పాలకుర్తి మండలానికి చెందిన ఐదుగురు ఉపాధ్యాయులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘం జిల్లా కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ టీఎస్‌యుటీఎఫ్ జిల్లా కమిటీలో మండలంలోని విస్నూరు ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న టి.హేమలత జిల్లా ఉపాధ్యక్షురాలుగా, నేతి కొండయ్య, శాగ నర్సయ్యలు ఆడిట్ కమిటీ సభ్యులుగా, తోట వెంకటేశ్వర్లు అకాడమిక్ సెల్ కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడినట్లు తెలిపారు. ఈసందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు వీరమల్ల బాబయ్య, ప్రధాన కార్యదర్శి చిదురాల రమేష్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

# మాజీ నియోజకవర్గంలో మంత్రి దయాకర్‌రావు తాజా పర్యటన

**అడుగడుగునా అభిమానం... వాడవాడలా పలకరింపులు**

**సంగంలో మంత్రి ఎర్రబెల్లి అంగడంగడి**

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

రాజకీయం అంటే కొంత మందికి రాజనీతి... జీవనభృతి. కాని ఎర్రబెల్లి దయన్నకు అది ప్రజలతో మమేకమయ్యే ఒక సోపతి. సేవ చేసే నిత్య



వృత్తి. దయన్న అంటే ఓటర్లకు రాజకీయ నాయకుడు కాదు... ఒక ఆప్తుడు... మిత్రుడు కుటుంబ సభ్యుడు. అంతులేని ప్రేమను పంచే అభిమాన ఆత్మీయుడు అందుకే మాజీ నియోజకవర్గమైన ఆయనపపట్ల ఉన్న ప్రేమలో తాజాదనం తగ్గలేదు. చింతపల్లి గ్రామం, సంగెం మండలం గతంలో ఎర్రబెల్లి దయాకర్‌రావు మూడు సార్లు గెలిచిన వర్ధన్నపేట నియోజజ కవర్గంలో పరిధిలోని ప్రాంతం మంగళవారం సంగెం మండలం చింతలపల్లి గ్రామంలో కాటమయ్య గుడి జాతర సందర్భంగా మంత్రి అక్కడికి వెళ్లడంలో చింతలపల్లి వాసులు దయన్న పట్ల అంతులేని ప్రేమని ప్రదర్శించారు. సంగెం మండలం అంబేద్కర్ చౌరస్తా నుంచి మంత్రి ఎదురు వచ్చి దయాకర్‌రావుని ఆహ్వానించారు. అడుగడుగునా పలకరిస్తూ ఇంటికి రమ్మంటూ దయన్నతో పాత స్మృతులను నెమరు వేసుకున్నారు. ప్రజలను తన కుటుంబ సభ్యులుగా భావించే మంత్రి దయాకర్‌రావు కూడా అంతే ఉత్సాహంతో అభిమానంతో ఇంటింటికి వెళ్లి పేరు పెట్టి పలకరించి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. చింతపల్లిలో దయాకర్‌రావు అభిమాని బొమ్మ సదానందంగౌడ్ ఇటీవల తాటిచెట్టు మీద నుంచి పడి గాయాల పాలుకాగా నేడు వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. సదానందంగౌడ్ ఆరోగ్యం గురించి అడి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. అనంతరం చింతపల్లి మాజీ సర్పంచ్ దుద్దే దామోదర్ ఇంటికెళ్లి కుటుంబ సభ్యులను పలకరించారు. ఆ తర్వాత టీచర్ భానుమూర్తి నివాసానికి వెళ్లి పంతులు ఏం చేస్తున్నాడు, ఎక్కడున్నాడు అని అప్యాయంగా అడిగారు. చింతపల్లిలో గ్రామపంచాయతీ వద్ద ఉన్న హనుమాన్‌గుడిలో కొబ్బరికాయ కొట్టి కాలమయ్య గుడికి బయల్దేరి వెళ్లారు. కాటమయ్యగుడిలో ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంతో మంత్రితో పాటు ఎంపిపి కళావతి, నరహరి, ఎంపిటిసి పావని-యుగేందర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు జీ.బాబు, మండల పార్టీ అధ్యఓఉలు సారంగపాణి, రెడ్‌క్రాస్ సొసైటి వైస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొడూరు సదయ్య, సంగెం పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ నల్లతీగల రవి, గ్రామ పార్టీ అధ్యక్షులు శర్మ, మండల రజక సంఘం అధ్యక్షులు మునుకుంట్ల మోహన్ తదితరులు ఉన్నారు.



## మన ఊరు మన బడి పనులను పరిశీలించిన కలెక్టర్

*నెక్కొండ, డిసెంబర్ 27, ప్రభాతవార్త*

మండలంలో మన ఊరు మన బడి పథకంలో భాగంగా నిర్మిస్తున్న అభివృద్ధి పనులను కలెక్టర్ గోపి పరిశీలించారు. మండలంలోని ఎంపిపిఎస్ పనికర, ఎంపిపిఎస్ నెక్కొండ, జడ్పిహెచెస్ నెక్కొండ పై పాఠశాలలను సందర్శించిన సందర్భంగా ఎంజీఎన్ఆర్‌జీఇఎస్ పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని, పాఠశాల అభివృద్ధి పనులను వేగవంతం చేసి జనవరి 5వరకు పూర్తి చేయాలని 7న ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సంబం దిత ఇంజనీర్ సిబ్బందికి సర్పంచ్‌లకు, ఎస్ఎంసీలకు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలల సందర్శనతో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి, జెడి అగ్రికల్చర్ సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ సర్పంచ్ యమునా రంజిత్‌రెడ్డి, కలెక్టర్ గోపి, నెక్కొండ నుంచి ఊర చెరువు వరకు సుమారుగుగా 1500 మీటర్ల సైడ్ డ్రైనేజీలు కావాలని కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు.



## ధరణి రైతుల పాలిట దరిద్రమే

**..దరణి చిన్న కారు రైతులకు శాపంగా మారింది**

**..పట్టణాల్లో ఉండే రైతులు వందల ఎకరాల భూస్వాముల కారు**

**..నాలా కన్వర్షన్ లోపంతో రైతుల కుంబాలు రోడ్డున పడ్డాయి**

**..వరంగల్ తూర్పు రైతు ధర్నాలో బిజెపి శ్రేణులు**

*వరంగల్ ప్రభాతవార్త డిసెంబర్ 27:*

తెలంగాణ రాష్ట్ర బిజెపి ఆదేశాల మేరకు వరంగల్ తూర్పు బిజెపి ఆధ్వర్యంలో రైతు మహా ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ధరణి పోర్టల్ కారణంగా చిన్న కారు సన్న కారు రైతుల రోడ్డన పడ్డారని అన్నారు. పట్టణ నగర శివారులో పట్టణాలు కూలి పని చేస్తున్న హమాలీలు గుమస్తాలు చిరు వ్యాపారుల్లో కూడా రైతులు ఉన్నారని వారందరీకి ఐదు పది గుటల నుండి ఎకరంలోపే ఉన్నవారని ఆ భూములు ప్రస్తుతం వ్యవసాయేతర భూమిలేనని అన్నారు. ఆరైతులు వారికి ఉన్న భూములను వ్యవసాయనికి పనికిరాదు క్రయ విక్రయాలు కుటుంబ అవపరాల నిమిత్తం వివాహల నిమిత్తం అమ్ముకోలేక అప్పుల పాలు అవుతున్నారని తెలిపారు. రిజిస్ట్రేషన్ చట్టం ద్వారా తీసుకువచ్చిన జీవో ప్రకారం ఐదు పది గుంటలు ఉన్న రైతు అమ్ముకోలేక కోనేక్కోలేక రైతుకుటుంబాలు ఆగం అయ్యాయని ఈ ధరణి పోర్టల్ తో రాష్ట్రం లోని భూములను కెసిఆర్ కుటుంబం అనుచరులే దోచుకుంటున్నారని రైతుపుల్లింగ్ పేరుతో రైతుల పోలాలు లాక్కునె ప్రయత్నం చేస్తుందని అందుకు రైతులు కంగారు పడాల్సిన పనిలేదని భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న రైతాంగం ఇబ్బందులు పడకుండా బిజెపి వెన్ను దన్నుగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తుందని తక్షణమే ధరణి పోర్టల్ రద్దు చేయాకపోతే రైతాంగాన్ని కలుపుకొని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర రైతాంగానికి బిజెపి తోడుగా ఉంటుందని రాష్ట్ర రైతుల రుణమాఫిని వెంటనే అమలు చేయాలని, దేశప్రధాని నరేంద్ర మోడి రైతుల కోసం ప్రవేశపెట్టిన కిసాన్ సమ్మేళనం ఎంతో ఉపమోగ కరమని రైతులు ఉపయోగాంచు కోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, ఎడ్ల అశోక్ రెడ్డి, రేవూరి ప్రకాష్‌రెడ్డి, ఘటిక అజయ్‌కుమార్, బిజెపి ఎమ్మెల్యే కంటెస్టెంట్ కుసుమ సతీష్ బాబు, రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, అచ్చ విద్యాసాగర్,ఆకారపు, మెహన్, రత్నం సతీష్ షా, మెహన్, ఎరుకల రఘునా రెడ్డి బైరి శ్యామ్ సుందర్, పోట్టి శ్రీనివాస్ గుప్తా, కనుకుంట్ల రంజిత్, ఆడెపు వెంకటేశ్వర్లు, భాకం హరి శంకర్, కొత్తపెల్లి రాజేష్, మల్లాడి తిరుపతి రెడ్డి, బండి సాంబయ్య, బన్న ప్రభాకర్, పుప్పాల శ్రీనివాస్ ప్రభాకర్, దేవేందర్‌డ్డి, పొట్టి శ్రీను తదితర జిల్లా డివిజన్ మండల నాయకులు కార్యక్రర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## కొత్త కొండ జాతర సమీక్ష సమావేశం

**..ప్రతి భక్తుడికి అసౌకర్యం కలగకుండా చూడాలి**

**..హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ బాబు**

**..కోవిడ్ నిబంధనలతో జాతర నిర్వహించాలి అదనపు కలెక్టర్ సంధ్యారాణి**

*భీమదేవరపల్లి ప్రభాతవార్త డిసెంబర్ 27:*

కొత్త కొండలో సంక్రాంతి పర్వదినాన జరిగే జాతర పై సమీక్ష సమావేశం నిర్వహించారు. మంగళవారం రోజున జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి అధ్యక్షతన నిర్వహించిన జాతర సమీక్ష సమావేశం కు ఎమ్మెల్యే సతీష్



బాబు జెడ్పిచైర్మన్ సుధీర్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతరను సందర్శించే ప్రతి భక్తుడికి అసౌకర్యాలు కలగకుండా చూడాలని అన్నారు. వచ్చే ఏడాది జరిగే సంక్రాంతి పర్వదిన జాతర బ్రహోత్సవాలకు మూడు నుంచి ఐదు లక్షల భక్తులు పాల్గొంటారని రవాణా ట్రాఫిక్ నియంత్రణ తాగునీరు లైటింగ్ మరుగుదొడ్లు అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధింత శాఖల అధికారులను సూచించారు. ఎక్కువ మంది భక్తులు రాన్నున నేపథ్యంలో రహదారిపై ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులు ఆదేశించారు. తాగు నీటి సమస్య లేకుండా ఏర్పాటు చేయాలని అంటున్న కట్టుదిట్టంగా పారిశుద్ధ నిర్మాణం చేపట్టాలని మండల అధికారులను కోరారు. ప్రతి భక్తుడు కోవిడ్ నిబంధన పాట్టించేలా చేడాలని హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని అదనపు జిల్లాకలెక్టర్ సంధ్యారాణి సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో కాజీపేట్ ఏసీపీ శ్రీనివాస్ ఎమ్మార్వో ఉమారాణి ఎంపీపీ జక్కుల అనిత రమేష్ జెడ్పిటిసి వంగ రవి ఎంపీడీవో ఎల్ భాస్కర్ స్ధానిక సర్పంచ్ దూడల ప్రమీల సంపత్ ఎంపిటిసి రాజమణి శ్రీనివాస్ కుమార్ వంగర ఎస్సై మౌనిక రెడ్డి దేవస్ధానం ఈవో కిషన్ రావు దేవస్ధానం చైర్మన్ మాడిశెటి కుమారస్వామి అన్ని శాఖల జిల్లా అధికారులు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు దేవస్ధానం పాలకవర్గ సభ్యులు భక్తులు అర్చకులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొలం దున్నిన రైతు ఎర్రబెల్లి దయాకర్‌రావు

**పొలంలో ఎడ్లను అయిచ్చారు.. నడుం వంచి నాట్లు వేశారు**

**రైతు బిడ్డ పొల్లాన్ని చూస్తే మురుస్తాడు**

**వ్యవసాయం చేస్తే ఉరుకలేస్తాడు**

**తోటిళ్లు పొలం పనులు చేస్తుంటే తమ ఆగలేడు**

**ఎర్రబెల్లి దయాకర్‌రావు ర్ర్రాషానికి మంత్రి అయినా... రైతు బిడ్డే**

*పర్వతగిరి, డిసెంబర్ 27, ప్రభాతవార్త*

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తన స్వగ్రామం పర్వతగిరిలోని సొంత పొలంలో పనులు జరుగుతుంటే చూసి, వెంటనే పొలంలోకి దూకి... గొర్రు పట్టి ఎడ్లను సై అనాన్నారు. అందరితో కలిసి నాట్లు వేశారు. దండగ అన్న వ్యవసాయాన్ని సీఎం కేసీఆర్ పండగ చేస్తే ఆ వ్యవసాయాన్ని మంత్రులు కూడా పొలంలోకి దిగి బురద గొర్రు కొడుతున్నారు. మా నా నాయకుని ఆశయ సాధనలో అడుగులు వేస్తాం అనడమే కాదు... నేరుగా వ్యవసాయం చేస్తాం... రైతు రాజు అయితే... రాజు కూడా రైతు అనే దానిని రుజువు చేస్తున్నారు. కూలీలు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, అధికారులు, మంత్రులు కూడా ఇష్టంగా వ్యవసాయం చేయడంతో నేడు తెలంగాణ రాష్ట్రం దేశానికి అన్నపూర్ణగా మారింది. గతంలో నెర్రలు పారిన పొలాలు... స్వరాష్ట్రంలో ఇప్పుడు పచ్చని పంట పొలాలతో కళకళలాడుతున్నాయి. అన్నదాత కళ్లలో ఆనందం పండిస్తున్నాయి. అపర భగీరథుడు కేసీఆర్ ఆలోచనతో ప్రాజెక్టులు రూపొందించి, నీల్లు, పరవళ్ల తొక్కుతుంటే... చెరువులు, కుంటలు, నిండి ఉప్పొంగుతుంటే... మంత్రులు కూడా సొంత పొలాల్లో దిగి వ్యవసాయం చేస్తుంటే... ఊరు వాడ, చేసు చెలక మళ్లి ప్రాణం పోసుకొని పరవశిస్తున్నాయి... నా తెలంగాణ కోటి ఎకరాల మాగాణా అన్న నినాదం నిజం అయ్యింది.

